neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 14 సోమవారం, ఏప్రిల్ 2026

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లావ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో చివరిరోజు సోషల్ పరీక్షలకు 13,143 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 13110 మంది విద్యార్థులు హాజరయ్యారు. 33 మంది గైర్హాజరయ్యారు.బోర్డ్? ఆఫ్? సెకండరీ ఎడ్యుకేషన్? చరిత్రలో..చివరిరోజు హాజరు శాతం 99.75% నమోదైంది. గతనెల 14న మొదలైన పదోతరగతి పరీక్షలు దాదాపు నెల రోజుల పాటు కొనసాగాయి. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్? చరిత్రలో నెలరోజుల పాటు పదో తరగతి పరీక్షలు జరగడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఒక్కో పరీక్షలు గతంలో ఎన్నడూ లేని విధంగా 5 రోజుల పాటు విరామం రావడం, ఆ గ్యాప్?లో పరీక్షల మూల్యాంకనం కూడా పూర్తి చేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి జిల్లాలో మొట్టమొదటి సారిగా మూల్యాంకనం కేంద్రాన్ని జీవదాన్ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈనెల చివరి వారంలో పదో తరగతి ఫలితాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి.



# నవాబుపేట్ మండలంలో ఘనంగా మహనీయుల ఉత్సవాలు









**ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహం**

**తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, గాయకుడు ఏపూరి సోమన్న**

**చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న జరిగే జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 13వ తారీకు నవాబుపేట మండలంలో ఘనంగా జయంతి ఉత్సవాలను జరపడం జరిగిందని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర హెల్త్ మినిస్టర్ రాజనర్సింహం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ. ఎందరో మహానుభావులు మహనీయులు అణగారిన వర్గాలకు హక్కులు సాధించి పెట్టిన మహనీయులకు ఉత్సవాలు ఆదర్శమని అన్నారు

బాబు జగ్జీవన్ రామ్ భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, మరియు ప్రముఖ రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందారు. దళితుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశవ్యాప్తంగా చైతన్యం కలిగించింది ఇంకా ఎంతో మందికి ప్రేరణ కలిగించింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే. గురించి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే మహారాష్ట్రలో సామాజిక సంస్కరణలకు పునాది వేశారు. మహిళా విద్యకు శ్రీకారం చుట్టిన ఆయన, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు. సత్యశోధక సమాజ్ అనే సంస్థ ద్వారా సమానత్వాన్ని ప్రోత్సహించారు. అని అన్నారు . ఇంకా డా" బి. ఆర్.అంబేద్కర్ గురించి ఆయన ఆశయాల గురించి మాట్లాడారు. ఆయన ఎలాంటి ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. ఇలా జీవితం లో అత్యున్నత స్థాయికి ఎదిగారో వివరించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా విశేష ఖ్యాతి పొందారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. దళితుల సాధికారత కోసం ఆయన తీసుకున్న చర్యలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయ. చివరిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా విశేష ఖ్యాతి పొందారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. దళితుల సాధికారత కోసం ఆయన తీసుకున్న చర్యలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ మండల అధ్యక్షులు అడ్వకేట్ ఆనందం, ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్, ఉపాధ్యక్షులు. మాన్య చంద్రం, కోశాధికారి నింగి జాన్, సెక్రటరీ బ్యాగరి శ్యామ్, జామచంద్రన్, ప్రచార కార్యదర్శులు మాదిగ రత్నం, కావాలి రత్నం, ఏసుదాసు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్, వికారాబాద్ మండల ఇన్చార్జ్ ఎంఆర్పీఎస్ నాయకులు చిట్టికిద్ద కిష్టయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్, సలహాదారులు. నక్క చంద్రశేఖర్, తలారి ప్రభాకర్, బి మాణిక్యం, మర్పల్లి యాదగిరి, జి శ్రీనివాస్, మర్పల్లి దేవయ్య, వెంకటేశ్వరరావు, పద్మారావు, రామచంద్రయ్య, సురేందర్, సాంస్కృతిక కళాకారులు, నారే గూడెం లక్ష్మణ్ విలేకర్, ఏపీ

## మాజీ ఎంపీటీసీ మృతి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లె మాజీ ఎంపీటీసీ "సోయినేని నర్సయ్య" మరణించగా, వారి భౌతిక కాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గోస్కుల రవి, వెంకట రెడ్డి,మల్లేశం,శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

- దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు
- ఘాటుగా హెచ్చరికలుచేసిన ఇరాన్

**టెహ్రాన్,ఏప్రిల్13 నీలగిరి వార్త:**

:హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక లపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది. శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకుముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపో కలకు మాత్రం ఎలాంటి ఇబ్బ ందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమ ణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది.

## కామారెడ్డిలో భారీ దొంగతనం

### ఎంపీడీవో ఇంట్లో 40 తులాల బంగారం అపహరణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి భారీ చోరీ కలకలం సృష్టించింది. రాజంపేట ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బాలకృష్ణ నివాసంలో దుండగులు చొరబడి భారీ మొత్తంలో నగదు,బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.విద్యానగర్ కాలనీ జన్మభూమి రోడ్డులోని శ్రీ సాయి అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఎంపీడీవో బాలకృష్ణ కుటుంబ సభ్యులు, వైద్య పరీక్షల నిమిత్తం శనివారం హైదరాబాద్‌కు వెళ్లారు. తాళం వేసి ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకున్న దొంగలు,ప్రధాన ద్వారం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలో భద్రపరిచిన సుమారు 40 తులాల బంగారం, 8నుంచి 10కిలోల వెండి వస్తువులతో పాటు రూ. 1 లక్ష నగదును అపహరించుకుపోయారు.సోమవారం ఉదయం తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించిన స్థానికులు బాధితులకు మరియు పోలీసులకు సమాచారం అందించారు. పట్టణ సీఐ నరహరి తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు సంఘటనా స్థలంలో కీలక ఆధారాలు సేకరించారు. అపార్ట్‌మెంట్ పరిసరాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని,త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పట్టణ సీఐ నరహరి ధీమా వ్యక్తం చేశారు.వేసవి సెలవులు,పెళ్లిళ్ల సీజన్ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,విలువైన నగలను ఇంట్లో ఉంచుకోకుండా జాగ్రత్త వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఒంటరి మహిళపై దాడి చేసి బంగారం దోపిడీ

**24 గంటల్లోనే నిందితుడిని పట్టుకున్న భిక్నూర్ పోలీసులు**

**మెరుపు వేగంతో స్పందించిన పోలీసులు, బంగారం రికవరీ,నిందితుడు అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




తేది 12.04.2026 రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ ఇంటిలోకి గుర్తుతెలియని వ్యక్తి ప్రవేశించి, ఆమెపై రోకలి బండతో దాడి చేసి మెడలో ఉన్న బంగారు పూస్తేల తాడు మరియు గుండ్లను దోపిడీ చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భిక్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఏఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో భిక్నూర్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలు మరియు అత్యాధునిక సాంకేతిక ఆధారాలను అత్యంత చాకచక్యంగా విశ్లేషించిన పోలీసులు, నేరం జరిగిన 24 గంటల లోపే నిందితుడుగజ్జ స్వామి (54)ని భిక్నూర్ చర్చ్ గేట్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, అతని వద్ద నుండి దోచుకున్న బంగారు ఆభరణాలు మరియు నేరానికి ఉపయోగించిన వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు వివరాల్లోకి వెళ్తే, భిక్నూర్ గ్రామం గాజులపేట గల్లీకి చెందిన నిందితుడు గజ్జ స్వామి, అదే ప్రాంతంలో ఒంటరిగా నివసిస్తున్న ఉప్పరి లచ్చవ్వ కదలికలపై కొంతకాలంగా నిఘా పెట్టాడు. ఆమె ఒంటరిగా ఉండటం, పైగా ఒంటిపై బంగారం ధరించడాన్ని గమనించిన నిందితుడు, ఎలాగైనా ఆ సొత్తును దోచుకోవాలని పథకం రచించాడు. ఈ నెల 12వ తేదీ రాత్రి 8:30 గంటల సమయంలో, ఎవరూ గుర్తుపట్టకుండా ఉండేందుకు నిందితుడు ముందుగానే సిద్ధం చేసుకున్న మాస్క్ మరియు క్యాప్ ధరించి బాధితురాలి ఇంటిలోకి ప్రవేశించాడు. లోపలికి వెళ్లగానే ఎవరూ రాకుండా తలుపులు గడియపెట్టి, ఇంట్లో ఉన్న రోకలి బండతో బాధితురాలిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఆమె తీవ్ర భయాందోళనకు గురైన సమయంలో, ఆమె మెడలో ఉన్న సుమారు 5 తులాల బంగారు ఆభరణాలను (పూస్తేల తాడు, గుండ్లు) బలవంతంగా లాక్కొని, బయట సిద్ధంగా ఉంచుకున్న తన బైక్‌పై వేగంగా పరారయ్యాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, అనంతరం రిమాండ్‌కు తరలించడం జరిగింది.నిందితుడి వివరాలు గజ్జ స్వామి (54 సం॥), నివాసం: గాజులపేట గల్లీ, భిక్నూర్ గ్రామం. స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు: 40 గ్రాముల బంగారు పూస్తేల తాడు, 10 గ్రాముల బంగారు గుండ్లు, నేరానికి ఉపయోగించిన బైక్, మొబైల్ ఫోన్, రోకలి బండ మరియు మాస్క్, క్యాప్.అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన సీఐ సంపత్ కుమార్, ఎస్ఐ అంజనేయులు మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు.

# మహిళ బిల్లుకు మద్దతుగా కూటమి పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి మద్దతుగా కొవ్వూరు పట్టణంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు మహిళలు మహిళా బిల్లు ఆమోద మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధ రాజు నాయకత్వంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక మార్గదర్శకత్వంలో ఎన్డీఏ కూటమికి సంబంధించిన మహిళా నాయకులు, మరియు విద్యార్థులు కాలేజీ మహిళ ఉపాధ్యాయులు అలాగే స్థానిక స్వయం సహకార సంఘాల సభ్యులు వైద్యులు,భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా పదాధికారులు, కార్యకర్తలు,అభిమానులు సోమవారం 33% రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ఆర్డీవో కార్యాలయం ర్యాలీ నిర్వహించి సంఘీభావం తెలియజేయడం జరిగినది . ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "నారి శక్తి వందన్ అధినియం" ద్వారా దేశంలో మహిళలకు మరింత శక్తివంతమైన స్థానం లభిస్తుందని, వారి నాయకత్వానికి కొత్త దారులు తెరుచుకుంటాయని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఇది ఒక కీలక మైలురాయి అని, గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహిళల పాత్రను బలపరిచే దిశగా ఇది ముందడుగు అనిమహిళా రిజర్వేషన్ బిల్లుకు సంఘీభావం తెలియజేశారు రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిధ రాజు మాట్లాడుతూ మరింత మంది రాజకీయాల్లోకి వచ్చి ఈ 33% రిజర్వేషన్ బిల్లును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు ముళ్ళపూడి రేణుక మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అనేక మహిళా పథకాలు అలాగే మహిళా సాధికారత గురించి వివరించడం జరిగింది. తూర్పుగోదావరి జిల్లాబిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ ఒక దశలో ఆడపిల్లని తెలిస్తే మధ్యలోనే గర్భ స్రావాలు చేయించుకునే దశ నుండి ఆడపిల్ల కావాలనే దశ వరకు చేరుకున్నాము స్థానిక సంస్థల ఎన్నికల్లో 50% వరకు రిజర్వేషన్ సాధించుకున్నామని అలాగే ఇప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు నవ్య మాట్లాడుతూ 33% రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి జనసేన పార్టీ తరఫున అభినందనలు తెలియజేశారు మహిళా మోర్చా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి పాలడుగుల శ్రీవిద్య మాట్లాడుతూ 33% బిల్లులో మహిళలు కల్పించిన రిజర్వేషన్ను పూర్తిగా వినియోగించుకోవటానికి మహిళలు మరింతగా రాజకీయాల్లోకి రావాలని తద్వారా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం మరింతగా పెరగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు శ్రీమతి తాడిమల్ల విజయవాణి మాట్లాడుతూ గతంలో 14% ఉన్న మహిళ రిజర్వేషన్లు ఈ బిల్లు ప్రవేశ పెట్టడం ద్వారా 33 శాతానికి పెంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళల హక్కులు, సమాన అవకాశాలు మరియు రాజకీయాలలో వారి ప్రాతినిధ్యం పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కూటమి ప్రజాపతినిధులు నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠ మణి రామకృష్ణ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని బిజెపి నాయకులు పరిమి రాదా బీవీ ముత్యాలరావు పిల్లలమర్రి మురళీకృష్ణ గోదావరి జోన్ ఇంచార్జ్ పిడికిట శ్రీదేవి ప్రోగ్రామింగ్ ఛార్జ్ అల్లూరి పద్మా వర్మ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరి రోహిణి గారు రాష్ట్ర కార్యాలయం ఇన్చార్జ్ కంభంపాటి మాధవి నర్సపల్లి హారిక పన్నాల లక్ష్మి సంతోషి కూటమి నాయకులు పాల్గొన్నారు

# నిషేధిత ఆల్ప్రాజోలామ్ అక్రమ రవాణా భగ్నం

101 గ్రాముల స్వాధీనం
ఇద్దరు నిందితులు అరెస్ట్ & రిమాండ్‌కు తరలింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మత్తు పదార్థమైన ఆల్ప్రాజోలామ్ అక్రమ రవాణా మరియు విక్రయానికి యత్నిస్తున్న వ్యక్తులపై పోలీసులు వేగంగా స్పందించి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 101 గ్రాముల ఆల్ప్రాజోలామ్‌ను స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రధాన నిందితుడు పులి రమేష్, తన వద్ద ఉన్న ఆల్ప్రాజోలామ్‌ను విక్రయించడానికి తన స్నేహితుడైన ఒలేపు రమేష్ మరియు మధ్యవర్తి హసన్‌పల్లి అనిల్ కుమార్‌తో కలిసి పథకం రచించాడు. ఈ నిషేధిత పదార్థాన్ని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన చెపర్తి ఈశ్వర్ గౌడ్‌కు విక్రయించేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు గాను అనిల్ కుమార్‌కు ఐదు వేల రూపాయల పారితోషికం ఇస్తానని ఆశ చూపిన పులి రమేష్, ముందుగా రెండు వేల రూపాయల నగదును కూడా అందజేశాడు.

అరెస్ట్ జరిగిన తీరును పరిశీలిస్తే.. ఈ నెల 11వ తేదీ సాయంత్రం పులి రమేష్ సూచనల మేరకు అనిల్ కుమార్ తన బజాజ్ జు-100 మోటార్ సైకిల్‌పై గండిమాసానిపేట్‌లోని ఒలేపు రమేష్ నివాసానికి చేరుకున్నాడు. అక్కడ ఎలక్ట్రానిక్ యంత్రంతో తూకం వేసి సిద్ధంగా ఉంచిన 101 గ్రాముల ఆల్ప్రాజోలామ్ ప్యాకెట్‌ను తీసుకున్నాడు. ఈ పదార్థాన్ని కొనుగోలుదారుడికి నమూనా చూపించేందుకు గండిమాసానిపేట్ గ్రామ గేటు వద్దకు వెళ్తుండగా, విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్లారెడ్డి పోలీసులు మాటు వేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనిల్ కుమార్ ఇచ్చిన సమాచారంతో ఒలేపు రమేష్‌ను కూడా




అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ప్రధాన నిందితుడు పులి రమేష్ పరారీలో ఉండగా, అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కేసును జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డి.ఎస్.పి ఎస్. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సీఐ డీ. రాజారెడ్డి, సిసియస్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్సై మహేష్ మరియు సిసియస్, స్థానిక పోలీస్ సిబ్బంది సంయుక్తంగా చాకచక్యంగా దర్యాప్తు చేసి 24 గంటల్లో ఛేదించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# సహారా ఇండియా పరివార్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో.రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు అందించాలని ఈరోజు,జిల్లా కేంద్రంలో సహారా బాధితులతో,ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని ఈ ప్రాంత ప్రజలు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగింది. కానీ 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సు బ్రత రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడడంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29 తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరంలోపు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితుల డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు, షరతులు పెడుతూ బాధితులను ఇబ్బంది గురిచేస్తుంది. డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసులో చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని 13,వ తేదీ, అనగా సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, సహారా బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూసం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జవాజి విమల, కమిటీ సభ్యులు గురి జాల శ్రీధర్, సూరం పద్మ, అన్నల్ దాస్ గణేష్, గుండు రమేష్, సబ్బాని చంద్రకాంత్, మరియు సహారా బాధితులు పాల్గొన్నారు.

# అచ్చి బాబు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు టిడిపి నాయకులు అండ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్ర సుగర్స్ జె.ఎండి పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు )జన్మదినోత్సవం సందర్భంగా తాళ్లపూడి మండలం అన్నదేవరపేట లోని పాఠశాల విద్యార్థులకు స్టీల్ కంచాలు, గ్లాసులు పంపిణీ చేసినట్లు యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకుమధ్యాహ్న భోజనం తినేందుకు 100 కంచాలు, 10 గ్లాసులు అందించినట్లు వెల్లడించారు. తమ నాయకుడు కొవ్వూరు నియోజకవర్గ పార్టీ దశ, దిశ నిర్దేశించే పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు) పుట్టిన రోజు వేడుకల్లో భాగంగాఈ కార్యక్రమాన్ని చేపట్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో , టీడీపీ యువగళం ప్రతినిధులు కుచిపూడి గణపతి, పల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




# ఐ పంగిడి గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కూటమి నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో పంగిడి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులకు గ్రామ కూటమి నాయకులు సోమవారంప్రారంభించారు. కూటమి నాయకులు మాట్లాడుతూ ఐ పంగిడి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కి కూటమి ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక: ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి అధ్యక్షతన మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యుల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నంది శంకర్, సయ్యద్ సోహెల్, కొండ అనూష శ్రీనివాస్ మరియు సయ్యద్ తస్లీమ్ కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాష, వైస్ చైర్మన్ దార్ల సందీప్ మరియు కౌన్సిలర్ సభ్యులు కలిసి నూతన సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.





# భట్రాజు లు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలి

**సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లెపల్లి సీతా రామరాజు పిలుపు.**

**మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ భట్రాజు సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గా కరుణాకర్ రాజు,కృష్ణం రాజు లు ఎన్నిక..**

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఆ దిశగా ముందడుగు వేద్దామని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతా రామరాజు పిలుపునిచ్చారు.మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ సర్వసభ్య సమావేశం - ఎన్నికలు నియోజకవర్గ పరిధి సూరారం లోని కృషి హై స్కూల్ లో జిల్లా అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన తోపాటు ఎన్నికల అధికారిగా వ్యాసభట్టు బాలరాజు,పరిశీలకులు గా ఇండివర్ రాజు,దశరథ దురేందర్ రాజు లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత విద్వాంసులుగా పేరున్న తమ కులస్తులపై కొంతమంది అజ్ఞానులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కులస్తులందరూ ఏకమై న్యాయం జరిగే వరకు ఎలాంటి పోరాటాలు చేయాలని వ్యాఖ్యానించారు.సామాజిక రాజకీయ రంగాలలో ప్రత్యేక స్థానం సంపాదించి భవిష్యత్తులో భట్రాజుల సత్తా చాటుదామని ధైర్యం చెప్పారు..భట్రాజు సంఘ భలోపేతానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని పేర్కొన్నారు.భట్రాజు అంటే సమాజంలో ఒక బాధ్యత గల పౌరుడిగా ఎదగాలన్నారు.. నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు.వరుసగా ఏకగ్రీవంగా మూడోవ సారి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ భట్రాజు ఫెడరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వ్యక్తిగత రుణాలివ్వాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని,తమ కులస్తులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై శిక్షించే విధంగా బీసీ అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.త్వరలోనే మహిళా విభాగాన్ని,యువజన విభాగాన్ని ఎన్నుకొనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం సాహితి కార్యదర్శి చక్రాల రేవతినంద్ భట్,మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.మేడ్చల్ జిల్లా పడమర శాఖ నూతన కార్యవర్గం :అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,ప్రధాన కార్యదర్శిగా లోలబట్టు కృష్ణంరాజు,ఉపాధ్యక్షులుగా తంగెళ్ల






రాధాకృష్ణ భట్,వి.వి.రాఘవరాజు,కేశిపెద్ది వెంకటేశ్వర రాజు, వేమరాజు శేషంరాజు,బాహటం కృష్ణార్జున రాజు,సంయుక్త కార్యదర్శులుగా కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీరామ్),మొగసాటి సుధీర్ కుమార్ రాజు,వీణా వీరంరాజు,పైడికొండల జనార్దన్ రాజు,కోశాధికారిగా చక్రహరి శ్రీనివాస రాజు,కార్యనిర్వాహక కార్యదర్శి గా పోరంకి శ్యాంప్రసాద్ రాజు,ప్రచార కార్యదర్శులుగా సరస్వతి నరేందర్ రాజు,బట్టు ప్రవీణ్ రాజు,క్రీడా కార్యదర్శిగా ఉదయభాను రామకృష్ణ రాజు,సాంస్కృతిక కార్యదర్శిగా ఉడుమూడి మధువర్మ,తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఉడుమూడి సత్యవాణి,మరి కొందరు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ధ్రువీకరించారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు.ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు.కొంపల్లి వాసులు తిరునగిరి రవిన్ గారికి రూ. 60,000/- జగద్గిరిగుట్ట వాసులు నిమ్మన్నాగొంటి ధనమ్మ గారికి రూ. 60,000/-

ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు,. కార్యకర్తలు పాల్గొన్నారు.



# జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించాలి..




**ప్రజల ఆస్తిని కాపాడాలి..**

**బి ఆర్ ఎస్ పార్టీ..**

శేరిలింగంపల్లి నీలగిరి వార్త :

జెవి కాలనీ పార్క్ లను అభివృద్ధి చేసి ఆక్రమణలు తొలగించి ప్రజల ఆస్తిని కాపాడాలనీ శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శ్రీరామ్ నగర్ డివిజన్, గచ్చిబౌలి జెవి కాలనీ లో గల పార్కులను అభివృద్ధి చేయాలని, పార్కులలో జరుగుతున్న ఆక్రమణలను అడ్డుకోవాలని, కోరుతూ బీఆర్ఎస్ నాయకులు స్థానిక ప్రజల సోమవారం రోజు నిరసన కార్యక్రమాన్ని శ్రీరామ్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ కాలని వాసుల వాకింగ్ కోసం, పిల్లలు ఆడుకోవడానికి, మహిళలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన పార్కులు నేడు అస్తవ్యస్థంగా తయారయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పార్క్‌లోని ఒక భాగాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చడం తో పాటు అక్కడ ఉన్న చెట్లు ఎండిపోయేలా చేసి ఓ భవన నిర్మాణ దారుడు పార్కు ప్రహారీ గోడను కొంచెం తొలగించడమే కాకుండా అందుకు సంబంధించిన ఇసుక, ఇనుప రాడ్లు, కంకర వేసుకొని వా చ్ మెన్ నివాసం కూడా ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మరో పార్కులో వాహనాల పార్కింగ్‌గా వినియోగించుకుంటూన్నారని తెలిపారు.పెద్ద పెద్ద భవనాల తమ




బౌండరీ వాల్స్‌ను పార్క్‌లోకి చొచ్చుకు వచ్చేలా నిర్మాణం చేపట్టడం చూస్తుంటే ఇవి అన్నీ పార్క్‌ను పూర్తిగా ఆక్రమించాలనే కుట్రకు నిదర్శనం అని ఆరోపించారు. ప్రభుత్వానికి స్పష్టమైన ఉద్దేశం ఉంది ఈ పార్క్ భూమిని పెద్ద బిల్డర్లకు అప్పగించి విక్రయించాలనే కుట్ర జరుగుతోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజల ఆస్తి అయిన ఈ పార్క్‌లను కాపాడటం మనందరి బాధ్యత.అని, అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలనీ, ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని కోరారు. పార్కుల్లో మొక్కలు పెంచి, పచ్చదనాన్ని కాపాడి ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారు.పార్క్‌ను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గద్ద మహేష్, శ్రీకాంత్ యాదవ్, రవి సాగర్, సంజీవ్ రెడ్డి,బాల గౌడ్,జైపాల్ రెడ్డి,ఆటో యూనియన్ అధ్యక్షుడు ప్రసాద్,భూపాల్ రెడ్డి,జగదీష్,శ్రీను, అశోక్, ,సురేష్,రాజేష్,నాగ, వీర బాబు గౌతమ్,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలను తొలగించండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

చింతల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా సిపిఐ నాయకులు డిప్యూటీ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగద్గిరిగుట్ట 280 డివిజన్లో జగద్గిరిగుట్ట మెయిన్ రోడ్డు మరియు అవుట్ పోస్టునుండి హెచ్ఎంటి వెళ్లేదారిలో రోడ్డు విస్తరణ సందర్భంగా మిగిలిన భూమిలో షెడ్లు వెయ్యడం వల్ల వాహనాలను రోడ్డుపైన పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతుందని గతంలో కొన్నిచోట్ల కూల్చివేతలు జరిగినప్పటికీ తిరిగి మళ్లీ వేసుకుంటున్నారని కావున వెంటనే తొలగించి ఫుట్పాత్ ను వేయాల్సిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా బీరప్ప నగర్ నుండి మగ్దుమ్ నగర్కు వేసిన రోడ్డు వల్ల సుమారు 10 ఫీట్ల వరకు స్థలం మిగిలిపోయిందని ఆ మిగిలిన స్థలం అక్కడి వారికే కేటాయిస్తామని చెప్పి కొంతమంది డబ్బులు వసూలు చేసినట్టు సమాచారం ఉందని అలాంటిది జరగకుండా గతంలో సిపిఐ పార్టీగా వినతి పత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు లేదని ఇప్పటికైనా ఆ మిగిలిన స్థలంలో చెట్లను నాటి ప్రతి శుక్రవారం జరిగే మార్కెట్ను ఇక్కడ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు సిపిఐ నాయకులు కృష్ణ, ఇమామ్, సామెల్, రవి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.






# మహనీయుల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం

నవాబుపేట్ మండల పరిధిలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పాల్గొనడం జరిగిందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రవికుమార్ మాట్లాడుతూ. మహనీయుల జయంతియులను మండలంలో ఎంత ఘనంగా జరుపుకోవడం బాబు జగ్జీవన్ రామ్ జయంతి, మహాత్మా జ్యోతిరావు పూలే అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మండలంలో ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం సంతోషకరమైన విషయమని తెలిపారు మహనీయుకు జయంతి ఉత్సవాల సందర్భంగా మండలంలోని ఉత్సవాల్లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ ఇంచార్జ్ చిట్టి గిద్ద కిష్టయ్య, నవాబు పేట్ మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సుధాకర్, మండల నాయకులు, అంజయ్య ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ లక్ష్మణ్, శ్రీహరి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గండి మైసమ్మ ( సారె గూడెం) లో శ్రీ కర్రోళ్ల సత్యనారాయణ ముదిరాజ్ గారి ఆహ్వానం మేరకు ఈరోజు వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు, అనంతరం వారు శాలువాతో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ గారిని సత్కరించారు..

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాము గౌడ్ బొంగునురు ప్రభాకర్ రెడ్డి, యాదగిరి సదానందం, కొత్తగూడెం లక్ష్మీనారాయణ, సూరారం ప్రభు రాజు స్థానిక సారె గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# మృత్యువు అంచున ఉన్న వ్యక్తికి పునర్జన్మనిచ్చిన 'ఖాకీ' హీరోలు

## ?డయల్ 100 కాల్‌కు మెరుపువేగంతో స్పందన

## ఉరితాడు నుండి ప్రాణాన్ని లాక్కొచ్చిన పోలీసులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




బాన్సువాడ పట్టణంలో సోమవారం నాడు ఒక ఉత్కంఠభరితమైన సంఘటన చోటుచేసుకుంది. ఆస్తి పంపకాల విషయంలో తనకు అన్యాయం జరిగిందని మనస్తాపం చెందిన గూడెం గల్లికి చెందిన రంగరి వెంకటి (55), ఆత్మహత్యే శరణ్యమని భావించి ఉరి వేసుకునే ముందు డయల్ 100కు సమాచారం అందించారు. క్షణాల్లో స్పందించిన పోలీసులు మృత్యువుతో పోరాడుతున్న ఒక నిండు ప్రాణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటుకున్నారు.?సమాచారం అందిన వెంటనే బ్లూ కోల్ట్స్ సిబ్బంది రంగంలోకి దిగారు. స్థానికుల సహాయంతో ఖచ్చితమైన చిరునామాను సేకరించిన పోలీసులు, లోపల గడియ పెట్టుకున్న తలుపులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా పగలగొట్టారు. అప్పటికే వెంకటి ఉరి వేసుకొని కొన ఊపిరితో వేలాడుతుండటం గమనించి, తక్షణమే అతడిని కిందికి దించి ప్రాథమిక చికిత్స అందిస్తూ హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సాయం అందడంతో బాధితుడు ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు.?విధి నిర్వహణలో అత్యంత సాహసాన్ని, సమయస్ఫూర్తిని ప్రదర్శించి ప్రాణాలను కాపాడిన పోలీసు కానిస్టేబుల్ డి. నవీన్ మరియు హోంగార్డ్ రాములులను జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100ను ఆశ్రయించడం మరియు పోలీసులు ఇంత వేగంగా స్పందించడం ప్రజల్లో పోలీసు శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసింది.

# టైగర్ జీవ 'అక్షర యజ్ఞం 50వ పుట్టినరోజున విద్యార్థులకు అండగా!

## అక్షర కానుకతో పుట్టినరోజు వేడుక: టైగర్ జీవ సేవా గుణం

డిండి దేవరకొండ నీలగిరి వార్త

తమ కళా నైపుణ్యంతో, కవిత్వంతో సమాజానికి మేలుకొలుపునిచ్చే ప్రముఖ ఆర్టిస్ట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సలికినేని జీవ (టైగర్ జీవ) తన 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆడంబరాలకు దూరంగా, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలనే ఉద్దేశంతో తవకలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షర కానుకను అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. తవకలాపురం గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టైగర్ జీవ స్వయంగా పాల్గొని, ? 5000/- విలువైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు మరియు ఇతర స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, జీవ కేవలం గొప్ప కళాకారుడనే కాకుండా, విద్య విలువ తెలిసిన వ్యక్తి అని తెలిపారు. జీవ సేవా దృక్పథం ఇతర దాతలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. తన పుట్టినరోజున విద్యార్థులకు అవసరమైన వస్తువులను అందించడం ఆయన సంస్కారానికి నిదర్శనం అని ప్రశంసించారు. సామాజిక సేవలో ముందుంటున్న జీవ ని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కళాకారుడిగా ఎన్నో శిఖరాలను అధిరోహించిన సలికినేని జీవ తన 50వ పుట్టినరోజును ఇలా చిన్నారుల నవ్వుల మధ్య జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుందని చెప్పారు. అనంతరం పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు టైగర్ జీవకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పరమేశ్వరి, ఎల్లయ్య, సుభాని, రమేష్ మరియు ప్రసాద్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# గోగువారిగూడెం అంగన్వాడి కేంద్రం -2 లో పోషన్ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త/ఏప్రిల్ 13/ నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు ఈనెల 09- నుండి 23 వరకు నిర్వహించే పోషణ పక్వాడా లో భాగంగా ఈరోజు చిల్లపురం సెక్టర్ పరిధిలోగల గోగువారిగూడెం -2 అంగన్వాడీ కేంద్రంలోఒక శిశువు కు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరణ కార్యక్రమం పై సమావేశం నిర్వహించి సూపర్ వైజర్ వాణి మాట్లాడుతూ తల్లులకు
1000 రోజులు అంటే గర్భం దాల్చిన రోజు నుంచి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు ఉన్న కాలం. ఈ కాలాన్నే గోల్డెన్ 1000 ఖుఎం అంటారు. అని ఈ రోజుల్లోనే బిడ్డ జీవితాంతం ఆరోగ్యానికి పునాది పడుతుంది.అని 1000 రోజులు ఎలా లెక్క?1. గర్భం దాల్చినప్పటి నుంచి డెలివరీ వరకు: 270 రోజులు2. పుట్టినప్పటి నుంచి 1 సంవత్సరం వరకు: 365 రోజులు3. 1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల వరకు: 365 రోజులుమొత్తం: 270 o 365 o 365 = 1000 రోజులుఈ 1000 రోజులు ఎందుకు అంత ముఖ్యం?1. మెదడు వికాసం 80% పూర్తవుతుందిబిడ్డ పుట్టినప్పుడు మెదడు ఎదుగుదల సైజు 25% మాత్రమే ఉంటుంది. 2 ఏళ్లు నిండేసరికి 80% వికాసం పూర్తవుతుంది. ఈ టైంలో సరైన పోషణ లేకపోతే (ఐక్యూ )నేర్చుకునే శక్తి దెబ్బతింటుంది. ఇది తర్వాత సరిచేయడం చాలా కష్టం. అని 2. ఎత్తు పెరుగుదలపుట్టినప్పుడు 50 ఛఎ ఉన్న బిడ్డ 2 ఏళ్లకు 85-90 ఛఎ పెరగాలి. ఈ 1000 రోజుల్లో ఎత్తు తగ్గితే దాన్నే "స్టంటింగ్ " కురచతనం లేదా పొట్టి అంటారు. ఒకసారి స్టంటింగ్ వస్తే జీవితాంతం ఎత్తు తక్కువగానే ఉంటుంది.3. రోగనిరోధక శక్తితల్లి గర్భంలో ఉన్నప్పుడే, మొదటి 6 నెలలు తల్లిపాలు తాగేటప్పుడే బిడ్డకు రోగాలతో పోరాడే శక్తి వస్తుంది. ఈ టైంలో పోషకాహార లోపం ఉంటే డయేరియా, నిమోనియా లాంటి జబ్బులు త్వరగా వస్తాయి.4. దీర్ఘకాలిక జబ్బుల నివారణ1000 రోజుల్లో సరైన పోషణ అందితే భవిష్యత్తులో షుగర్, బీపీ, గుండె జబ్బులు, ఊబకాయం వచ్చే రిస్క్ 50% తగ్గుతుంది.ఈ 1000 రోజుల్లో ఏం చెయ్యాలి?లిగర్భం దాల్చినప్పుడులి
గర్భిణీ స్త్రీ ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు, టీటీ ఇంజెక్షన్, 4 సార్లు చెకప్, పాలు-గుడ్డు-ఆకుకూరలు తినడం వంటివి తీసుకోవాలి బిడ్డ కు సకాలంలో



వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలిలి0-6 నెలలులి బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే.ఇవ్వాలి లి6-24 నెలలులి
తల్లిపాలు కొనసాగిస్తూనే రోజుకు 3-4 సార్లు ఉడికిన అన్నం, పప్పు, గుడ్డు, కూరగాయలు, పండ్లు తినిపించాలి లిపరిశుభ్రతలి చేతులు కడుక్కోడం, మరుగుదొడ్డి వాడడం,వంటివి పాటిస్తూ సురక్షిత నీరు త్రాగాలి ఇలాంటి పద్ధతులు పాటించని యడల ఈ 1000 రోజుల్లో వచ్చే పోషకాహార లోపాన్ని తర్వాత ఎంత మంచి తిండి పెట్టినా 100% సరిచేయలేం.
మీ బిడ్డ జీవితంలో చదువుల్లో ను , ఉద్యోగం, ఆరోగ్యం అన్నీ ఈ మొదటి 1000 రోజుల మీదే ఆధారపడి ఉంటాయి.అంగన్వాడీ కేంద్రంలో ౧౧=, గ్రోత్ మానిటరింగ్, కౌన్సెలింగ్ ఉచితంగా దొరుకుతాయి. కావున అందరూ అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ : వాణి అంగన్వాడీ టీచర్ బంధనకంటి ఝాన్సీ రాణి అంగన్వాడీ హెల్పర్ రమణమ్మ, వీబీకే ఏశోద, స్వాతి,గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులు కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు

# బాటసారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

## మొరిశెట్టి నివేదిత లక్షాది, హనుమంతరెడ్డి, మీలా మహదేవ్.

నీలగిరి వార్త, సూర్యాపేట:

వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఇట్టి చలి వేంద్రాల ఏర్పాటుకు సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రెవేట్ లిమిటెడ్ వారు సహకరించడం అభినందనియమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కమీషనర్ హన్మమంతరెడ్డి అన్నారు.. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట, 48వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రెవేట్ లిమిటెడ్,సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత రెడ్డి,సుధాకర్ ప్రోడక్ట్స్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ మీలా మహదేవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండలు రోజురోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటి సమస్యలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు కొనతం రాజేష్, వెలుగు వెంకన్న, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్, పివిసి శర్మ, కోడి శివ తదితరులు పాల్గొన్నారు.




# కూరగాయల మార్కెట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం

నీలగిరి వార్త, సూర్యాపేట:

నిత్యం రద్దిగా వుండె కూరగాయల మార్కెట్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 48వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, కమీషనర్ హన్మమంతరెడ్డి, సుధాకర్ పివిసి కంపెనీ ఎండి మీలామహదేవ్ ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే వివిధ ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా డిహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, కౌన్సిలర్ కొణతం రాజేష్, మున్సిపల్ ఇ ఇ కిరణ్, డీఇ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ , పివిసి శర్మ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకై మైనంపల్లి గ్రామంలో అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

రోడ్డుప్రమాదాల నివారించడానికి కోసం అవగాహన సదస్సును నిర్వహించినట్లు మైనంపల్లి పల్లి సర్పంచ్ కోర్ర రామ్ సింగ్ అన్నారు. సోమవారంమైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షుతన రోడ్డుప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభను ఏర్పాటుచేసారు. ఈసమావేశానికి దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు .సిఐ వెంకట్ రెడ్డి .హాజరై ప్రజలకు.రోడ్డుప్రమాదలపై అవగాహన కల్పించారు.అదేవిధంగా అందరూ హెల్మెంట్ వాడాలని. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని అన్నారు. వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్. ఇన్సూరెన్స్. లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు.పాల్గొన్న ఉప సర్పంచ్ లాలూ నాయక్. పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్. పులిజాల సంతోష వెంకట్. కొర్ర కిషన్ నాయక్.పులిజాల నాగరాజు. మూడవత్ రాశీశ్రీుస నాయక్.అధికారులు భాగ్యలక్ష్మి.కమలమ్మ. బుజ్జి.లచ్చి. కలమ్మ. ధనమ్మ గ్రామప్రజలు పాల్గొన్నారు



# కొండమల్లేపల్లి ఎస్ఐకి రాజ్యాంగ పుస్తకం అందజేత

## రాజ్యాంగ పుస్తకాన్ని అందించిన ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షుడు బండి నరేష్

దేవరకొండ నీలగిరి వార్త

భారత రాజ్యాంగం తెలుగులో ముద్రించిన పుస్తకాన్ని ఎన్ హెచ్ ఆర్ సి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ కు సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ అజ్మీర రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని తెలిపారు. బండి నరేష్ మాట్లాడుతూ నేటి యువత రాజ్యాంగాన్ని చదివి అందులో ఉన్న చట్టాలను తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్ పెద్దిశెట్టి సత్యనారాయణ, గిరి, రామకృష్ణ, లు ఉన్నారు.




# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన,అరైవ్-అలైవ్ ప్రోగ్రాం పై అవగాహన కల్పిస్తున్న మండల పోలీస్ సిబ్బంది, అధికారులు

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:ఏప్రిల్ 13):

మండలంలోని వివిధ గ్రామాలలో ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, గ్రామ పోలీసు అధికారులుచే రోడ్డు భద్రతపై సోమవారం అవగాహన నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' పై అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు ఇందులో భాగంగా ఆబ్కారి, ఎక్సైజ్ పోలీసు శాఖలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల గ్రామ పాలకమండలి సభ్యులు మాట్లాడుతూ,రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదని ప్రతి పౌరుడి ప్రాణాలను కాపాడే సామూహిక బాధ్యతని అన్నారు దేశంలో అనారోగ్యం కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమనీ గణాంకాల ప్రకారం తెలంగాణలో రోజుకు సగటున 18 నుండి 20 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు,అందులో 60 శాతం మంది యువత ఉండటం దురదృష్టకరమన్నారు,ప్రమాదం జరిగిన మొదటి గంటలో బాధితులను ఆదుకోవడంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించామని తెలిపారు ..ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్లు వార్డు సభ్యులు,పంచాయితీ కార్యదర్శి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది,యువత, తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ 20 వార్డులో శరవేగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డులో సీసీరోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం 20వ వార్డులో జరుగుతున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ ఏఈ రాజు తో కలిసి పర్యవేక్షించి మాట్లాడుతూ వేగంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ పనులను గమనిస్తున్న వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ, వార్డు రోడ్డు భద్రత

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం.

సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు జరిగిన సమావేశంలో వారం రోజుల అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

- రోడ్డు ప్రమాదాల నివారణ పై విస్తృత అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు.
- గ్రామ, వార్డు రోడ్డు భద్రత కమిటీలు బాధ్యతగా పనిచేయాలి.
- ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి.
- డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు.
- రోడ్డు ప్రమాదంలో జీవితం అర్ధాంతరం కావద్దు.
- పెద్దను కోల్పోతే కుటుంబం దిక్కులేనిది అవుతుంది.
- రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు జాగ్రత్తలు పాటిస్తాం అని కమిటీలు తీర్మానాలు చేసుకోవాలి.
- సామాజిక సేవలో, ప్రజల భద్రతలో పోలీసు పటిష్టంగా పని చేస్తుంది.
- సీనియర్ సిటిజన్స్ కు హెల్మెట్ అందించాం.

.... సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపీఎస్.

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడం రోడ్డు ప్రమాదాలను అరికట్టడం ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదాలలో మరణించకూడదు అనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ శాఖ డిజిపి గారు అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలతో భాగస్వామ్యమై రోడ్డు భద్రత పట్ల విస్తృతంగా చైతన్యవంతం చేస్తున్నామని ఎస్పీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారం రోజుల కార్యక్రమాలను సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు స్థానిక మున్సిపల్ ప్రజాప్రతినిదులతో కలిసి ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటామని సమావేశానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ సీనియర్ సిటిజన్స్ కు కొంత మందికి హెల్మెట్ లు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంబంధించి ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోవద్దు, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు రోడ్డు మీద ప్రయాణం చేసేటప్పుడు నియమ నిబంధనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో చేపట్టిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులు రోడ్డు ప్రమాద నివారణ చర్యల వల్ల సూర్యాపేట జిల్లాలో 2024వ రోడ్డు ప్రమాదంలో 278 మంది చనిపోతే 2025లో ఆ సంఖ్యని 230 కి తగ్గించామని అన్నారు. దేశంలో సంవత్సరానికి 150000 మందికి పైగా ఈ రోడ్డు ప్రమాదాల బారిన పడి అభ్యంతరంగా చనిపోతున్నారని తెలిపారు. జాగ్రత్తలు పాటించకుండా ప్రయాణించి రోడ్డు ప్రమాదాలు పారిన పడిన సంఘటన గుర్తు చేశారు. వాహనాలు పెరిగాయని, రోడ్ల సౌకర్యం పెరిగినది, అయితే అతివేగంతో ప్రయాణం చేయవద్దని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రమాదాలు తగ్గించడానికి ప్రజల ప్రాణాలు కాపాడడానికి పోలిసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సూర్యాపేట పట్టణంలో నివసిస్తున్న జనాభాకు 180 మంది పోలీసులతో నిరంతరం రక్షణ కల్పిస్తున్నాం, ప్రజలందరూ కూడా ఏదైనా ప్రమాదాలు గానీ నేరాలుగా జరిగినప్పుడు వారు కూడా తక్షణమే స్పందించాలని అన్నారు. ప్రజల ఆస్తులకు , ప్రాణ రక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో 2024 లో500 దొంగతనాలు జరిగితే ఇప్పుడు 300కి తగ్గించడం జరిగిందని అన్నారు. సీసీటీవీలు పెంచాలని సిసిటివి కెమెరాలు పెంచడం ద్వారానే సమాజంలో నేరాలని తగ్గించగలుగుతామని ఆయన అన్నారు. మహిళలపై, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యం




ఇస్తున్నామని అన్నారు. ప్రమాదాల నివారణకోసం డ్రైవర్లకు పోలీసుల ఆధ్వర్యంలో 1500 మందికి పైగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాం, అద్దాలు, మందులు అందించాం అన్నారు.రోడ్డు ప్రమాదాలలో దాదాపు 99 శాతం మానవ తప్పిదాల వలన జరుగుతున్నాయని, అతివేగంగా పోవడం నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, జాగ్రత్తలు పాటించకపోవడం, రాంగ్ రూట్లో వెళ్లడం వంటి వాటి వలన ప్రమాద ఎక్కువ జరుగుతున్నాయని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. జాతీయ రహదారుల మీద ఎక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలు కుడి చేతి వైపు వెళ్ళాలని,, తక్కువ వేగంతో ప్రయాణించే వాహనాలు ఎడమవైపు వెళ్ళాలని, నడిచేవారు కూడా పూర్తిగా ఎడమ వైపు వెళ్లాలని ఆయన అన్నారు. లారీలు ఆర్టీసీ బస్సులు మీద లోడ్ తో వెళ్లేవారు ఎడమవైపు ప్రయాణం చేయాలని తెలియజేశారు. ఆటోలో గానీ కారులో గాని పరిమిత సంఖ్యలో ప్రయాణం చేయాలని ఎక్కువ మంది ప్రయాణించడం వలన ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ మంది ప్రాణాలు పోవడం జరుగుతుందన్నారు. గతంలో సూర్యాపేట జిల్లాలో పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయులు అతివేగంతో ప్రయాణించడం వలన వారు ప్రమాదానికి గురయ్యారని ఆయన చెప్పారు. మనము రోడ్డు ఎక్కేటప్పుడు కుడివైపు ఎడమవైపు చూసుకోవాలని అలాగే వెనుక నుంచి ఎవరు వస్తున్నారు గమనించి వాహనాన్ని నడపాలని ఆయన అన్నారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలి :- డిఫెన్స్ డ్రైవింగ్ అంటే వెహికల్ కండిషన్ బాగుండాలి, ఇంజన్ కండిషన్ బాగుండాలి, బ్రేకులు పనిచేస్తుందో లేదో చూసుకోవాలని, మిర్రర్స్ ఉండాలని, మనము జాగ్రత్తగా వాహనం నడపాలని అప్పుడే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెప్పారు. సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని అన్నారు. ప్రతి వార్డులో కూడా వార్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని తొమ్మిది మందితో ఈ కమిటీలు వేసి ఇందులో ముగ్గురు మహిళలు ఉండాలని ఆయన అన్నారు. ప్రతి కార్యాలయంలో కూడా నో హెల్మెట్ నో ఎంట్రి బోర్డులు పెట్టాలని ఆయన చెప్పారు. ఇప్పటికే ఎస్పీ కార్యాలయంలో ఈ నిబంధన అమలు చేస్తున్నామని ఎస్పీ అన్నారు.ప్రజాప్రతినిధులుగా కాలనీల నందు యువతను అప్రమత్తం చేసి సక్రమ మార్గంలో నడపాల్సిన బాధ్యత ఉన్నదని గాంజా ఇలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డ వారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి వారిలో మంచి ప్రవర్తన తేవాలని అన్నారు. ప్రజల రక్షణ డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ తో భాగస్వామ్యం కావాలని సూచించారు.సూర్యాపేట పట్టణ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత చర్యలకు సంబంధించి మున్సిపాలిటీ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్ లైట్ల ఏర్పాటు, ముఖ్యమైన భద్రత చర్యలు, జీబ్రా క్రాసింగ్ లైన్లో ఏర్పాటు లాంటి అంశాలను పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేసే పూర్తి చేస్తామని తెలిపారు. పోలీసు వారు సూచిస్తున్న రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు జాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణ రక్షణలో ఉండాలని కోరారు. మున్సిపాలిటీ వార్డులలో కమిటీలు ఏర్పాటు చేసి బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు మున్సిపాలిటీ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ షఫి ఉల్లా, డిఎస్పీ ప్రసన్న కుమార్, ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఆర్టీసీ డిఎం, సూర్యాపేట పట్టణ ఇన్స్ పెక్టర్ వెంకటయ్య, వార్డు కౌన్సిలర్స్, స్థానిక ఎస్ఐ లు, వైద్యులు, విద్యార్థులు, పౌరులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఊరబాయి తండాలో అకారణంగా 50 గొర్రెలు మృతి

తీవ్రంగా నష్టపోయిన రైతు ప్రభుత్వం ఆదుకోవాలని కోరిన సర్పంచ్ రమావత్ బాబు రామ్ నాయక్

**నేరడుగోమ్ము నీలగిరి వార్త**





నల్గొండ జిల్లా చందంపేట మండలం కచరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరబాయి తండాలో విషాదం చోటుచేసుకుంది. తండాకు చెందిన రామావత్ హనుమా కు చెందిన ఒకే గొర్రెల దొడ్డిలో గత మూడు రోజుల వ్యవధిలో అంతుచిక్కని వ్యాధి సోకి సుమారు 50 గొర్రెలు మృతి చెందాయి.రైతు కూలి మరియు గొర్రెల కాపరి అయిన హనుమా కుటుంబం ఈ ఘటనతో తీవ్ర ఆవేదనకు గురైంది. జీవనాధారంగా ఉన్న గొర్రెలు ఒక్కసారిగా చనిపోవడంతో కుటుంబం అయోమయంలో పడిపోయింది. సుమారు రూ.10 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. చనిపోయిన గొర్రెలను పొలంలోనే వదిలి, కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు.ఈ ఘటనతో తండా వాసులందరూ దిగ్భ్రాంతికి గురై, విషాదంలో మునిగిపోయారు.లి స్పందించిన కాసరాజుపల్లి సర్పంచ్గొర్రెలు మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న కాశరాజుపల్లి సర్పంచ్ రమావత్ బాబు రామ్ నాయక్ తండాను సందర్శించి రైతును పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నష్టపరిహానాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మారుమూల ప్రాంతమైన ఈ తండాకు వెంటనే పశు వైద్య సేవలు అందించి, వ్యాధి కారణాలను గుర్తించాలని, అలాగే నష్టపోయిన రైతును ప్రభుత్వం తక్షణం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన తెలిపారు.

# కలెక్టర్ ను కలిసిన ఉద్యానవన కేంద్రం అధికారులు.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్ల పల్లి సమీపంలో గల ఉద్యాన వన కేంద్రం అధికారులు కలెక్టర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు సుమారు 12 ఎకరాలలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ మెట్ట ఉద్యాన పరిశోధనా కేంద్రంలో నీటి కొరత ఉన్న ఇబ్బందులను ఉద్యాన కేంద్రం అధికారులు జిల్లా కలెక్టర్ గారికి విన్నవించారు. ఈ క్రమంలో కలెక్టర్ జిల్లా నిధులు 50 లక్షలు మంజూరు చేశారు. దీంతో పెళ్లిపాకుల జలాశయం నుంచి ఉద్యానవన కేంద్రం వరకు పైపులైను నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ ను ఉద్యానక ఉద్యానవన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజాగౌడ్ ఏవో యుగేందర్ కలిసి అభినందనలు తెలిపారు.

# గుర్రపు తండ గ్రామ పంచాయతీ (దర్గా తండ) లో నూతన విద్యుత్ స్థంబాల ఏర్పాటు : సర్పంచ్ సేవా నాయక్.

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



దేవరకొండ ఎమ్మెల్యే దేవరకొండ ఏం ఎల్ ఏ బాలునాయక్ గారి సహకారంతో గుర్రపుతండ గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నట్లూ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ తెలిపారు. దర్గ తండ గ్రామ ప్రజలు రైతుల గ్రామంలోని కిందికి వేలాడుతున్న కరెంటు వైర్లను సరిచేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. వారి విజ్ఞప్తి మేరకు దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ గారు సోమవారం గుర్రపు తండ గ్రామ పంచాయతీ పరిధిలోని దర్గ తండ లో విద్యుత్ ప్రమాదం జరగకుండా ఎమ్మెల్యే బాలునాయక్ గారు వెంటనే కరెంటు ఏ డి గారికి సరిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నేడు నూతనంగా 08 స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే బాలునాయక్ గారికి దర్గా తండ గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ సింగ్ నాయక్, బాలోజీ, సుబ్బా తదితరులు పాల్గొన్నారు.

# సాయిగాయత్రి పాఠశాలవిద్యార్థులచే అనాధలకు వస్త్ర దానం పంపిణీ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 13**

మునగాల:మండల పరిధిలోని సాయిగాయత్రి విద్యాలయ విద్యార్థులు తాముదాచుకున్న చిన్న మొత్తాలను మునగాల మండలంలోని ముకుందాపురం వద్ద గల ఇందిరా అనాధాశ్రమంలోని అనాధలకు వృద్ధులకు వికలాంగులకు మరియు వితంతువులకు సుమారుగా 300 రూపాయల విలువ గల 50 చీరలను కొనుగోలు చేసి తీసుకు వచ్చి ఆశ్రమంలో ఉన్న అందరికీ ఆ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్న వయసులోనే పిల్లలకు సమాజం పట్ల బాధ్యత పెద్దల పట్ల గౌరవం కుటుంబ వ్యవస్థ పై ఒక అవగాహన కల్పించే ఆలోచనతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వాములను చేసి ఒక వినూత్న కార్యక్రమా న్ని చేపట్టింది ఈ కార్యక్రమానికి విచ్చేసిన నరసింహపురం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలను పరిచయం చేయడం కుటుంబ వ్యవస్థ పట్ల సమాజం పట్ల ఒక అవగాహన కల్పించడం అద్భుతంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు పాఠశాల యాజమాన్యం మరిన్ని చేపట్టాలని ఆకాంక్షిస్తున్నానని,
ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి భావిభారత పౌరులుగా ఎదగాలని ఆశీర్వదించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ, విద్యతోపాటు సమాజం పట్ల బాధ్యత కలిగే విధంగా పెద్దలపట్ల గౌరవం పెరిగే విధంగా అనేక కార్యక్రమాలను చేపడుతూ ఆటలు పాటలతో పాటు విద్యతో పాటు అనేక అంశాలను విద్యార్థులకు నేర్పడంలో సాయి గాయత్రి విద్యాలయ ముందుంటుందని ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేపట్టి పిల్లలను అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతామనితెలియజేశారు, భవిష్యత్తులో కూడా ఆశ్రమానికి ఏదైనా అవసరం ఉంటే మావిద్యార్థులు ముందుంటారని తెలియజేశారు,ఈకార్యక్రమంలో పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి ఉషారాణి,ఆశ్రమనిర్వాహకురాలు శ్రీమతి ఇందిర,ఏ.వో. శ్రీ ఆర్ ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి భాధ్యత

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని నేలకొండపల్లి ఘూ× లతీఫ్ పేర్కొన్నారు... మండలం లోని అజయ్ తండా లో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లారారు.. రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాణాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రయాణం చేసేటప్పుడు ఇంటి వద్ద ఉన్న కుటుంబం ను మనం గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతీ ఇక్కడ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించాడు. మైనర్లకు వాహనాలు ఇవ్వవని సూచించారుఈ కార్యక్రములో సర్నర్ తేజావత్ శివాజీ ఉప సర్పంచ్ పూల్ ?సంగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయల రామారావు. వారి స్టేబుల్ రాజేష్ టీవర్ మీ అన్యరాలు ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు తేజావత్ నరేష్, చావు తదితరులు పాల్గొన్నారు.




# నేడు జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అలంకరణ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో భారతీయ జనత పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో పైనంపల్లి గ్రామం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం శుభ్రపరిచి అలంకరణ చేయటం జరిగింది..ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతు జాతీయ పార్టీ పిలుపు మేరకు నేలకొండపల్లి మండలం లో వివిధ గ్రామాలలో 10:00 గంటలకు బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం లో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలనీ అయన పిలుపు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బాజా రామకృష్ణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పిట్టల సూరిబాబు, యూవ మోర్చా మండల అధ్యక్షులు తంగేళ్ల సతీష్, సీనియర్ నాయకులు సురేపల్లి జ్ఞానరత్నం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ, కందరబోయిన గోపి,కరంగుల వీరయ్య మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# అన్నపురెడ్డిపల్లి ఎస్సై ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

## హెల్మెట్ సీట్ బెల్ట్ విధిగా ఉపయోగిస్తూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలన్న:- ఎస్సై విజయ్ సింహారెడ్డి

**అన్నపరెడ్డిపల్లి, ఏప్రిల్ 13, నీలగిరి వార్త న్యూస్**

రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా బుచ్చన్న గూడెం మరియు జానకిపురం వద్ద రహదారిపై ఉన్న గుంతను తాత్కాలిక మరమ్మత్తు చేయించిన అన్నపురెడ్డిపల్లి ఎస్సై విజయ్ సింహరెడ్డి ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీలు ల్,ఈ సందర్భంగా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ఉపయోగించాల్సిన అవసరం గురించి గ్రామ ప్రజలకు వివరించారు,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా క్షేమంగా, సురక్షితంగా ఉండాలని రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేపించారు,
ఈ కార్యక్రమంలో మర్రిగూడెం జానకిపురం గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...






# వివాహ వేడుకల్లో పాల్గొన్న వేముల నరేష్

**అన్నపరెడ్డిపల్లి, ఏప్రిల్ 13, నీలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా వెంకట్రావు కుమారుడు సత్యబాబు ఉ పద్మల వివాహ రిసెప్షన్ కు హాజరై నూత వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేముల రమణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేముల నరేష్, శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయ వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ, మండల నాయకులు మరకాల లక్ష్మారెడ్డి, గాలం కాటంరాజు, దుబ్బాకుల రాము, పర్స శీను, బాలసాని శీను, సిద్దెల వెంకటేశ్వర్లు, మరీదు చెన్నారావు, మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నూతన ఎమ్మార్వో స్వర్ణని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

## మండలాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలన్న :- వేముల నరేష్

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 13,నీలగిరి వార్త న్యూస్:**

అన్నపురెడ్డిపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన ఎమ్మార్వో స్వర్ణని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్స వెంకట్, వేముల రమణారావు మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా ఎమ్మార్వో కి శుభాకాంక్షలు తెలుపుతూ,మండల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు వేముల నరేష్ బాబు, మర్రిగూడెం సర్పంచ్ కోంద్రు సృజన,మర్రిగూడెం ఉపసర్పంచ్ గాలం కాటమరాజు, మండల నాయకులు దుబ్బకుల రాము,మరకల లక్ష్మారెడ్డి మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.....





# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజల అర్జీలు స్వీకరించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 13:**

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన ప్రజలు గ్రామంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైందని, సంరక్షించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్, మండల విద్యాశాఖ అధికారికి రాస్తు పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామానికి చెందిన బి. స్వప్న తనకు మతి స్థిమితం సరిగ్గా ఉండదని, సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఎం.దేవేంద్రరావు రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు ద్వారా రాపల్లిలో క్రయం పొందిన వ్యవసాయ భూమిని నకిలీ సాధా బైనామా ద్వారా మంజుల సునీల్ పేరున మార్పిడి చేసి పట్టా పాస్ పుస్తకము మంజూరు చేశారని, దానిని రద్దుచేసి తన పేరు మీద పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొణిజెర్ల మండలం గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ వాసులు పెద్దమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కొంతమంది ఆక్రమణ చేస్తున్నారని దానిని సర్వే చేయించి భవిష్యత్తులో ఎటువంటి ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డి విభాగం పర్యవేక్షకులకు రాస్తూ వెంటనే ఆర్డిఓ ద్వారా విచారణ చేయించి వారం రోజులలో రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# సంగెం డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సోమవారం సంగెం మండలం కేంద్రంలోని పి.ఏ.సి.ఎస్ సంగెం కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంగెం డీసీసీ బ్యాంక్ బ్రాంచ్‌ను జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించేందుకు ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులు సులభంగా రుణాలు ఇతర ఆర్థిక సేవలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీసీ బ్యాంకులు ముఖ్యమైన వనరుగా నిలుస్తాయని అన్నారు. గ్రామాలలోని రైతులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.



# ఇంటర్ లో దివ్వెల రసజ్ఞ ప్రభంజనం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దివ్వెల పూర్ణచందర్ - నిర్మల దంపతుల కుమార్తె రసజ్ఞ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ఫలితాల్లో ప్రభంజనం సృష్టించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఎంపీసీ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి శభాష్ అనిపించుకుంది. వరంగల్ పోచమ్మ మైదాన్ లోని ఎస్.ఆర్ గర్ల్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రసజ్ఞ ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, బంధుమిత్రులు, అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు. పదవ తరగతిలో స్కూల్ టాపర్ గా, ఇంటర్ మొదటి సంవత్సరం ఉత్తమ ర్యాంకు సాధించిన రసజ్ఞ ద్వితీయ సంవత్సరం కూడా మంచి మార్కులు సాధించి ఐఐటి సాధించడమే లక్ష్యంగా ముందుకెళ్తానని వెల్లడించారు. ఆల్ ది బెస్ట్ రసజ్ఞ!

# రోడ్డు ప్రమాణాలు పాటించాలి.

## హెల్మెట్ లేకుంటే ఊరిలోకి ప్రవేశం లేదు.

## కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, ఎస్ ఐ మహేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఖిల్లా వరంగల్ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించి ప్రయాణం చేయాలనీ లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఖిల్లా వరంగల్ స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, ఎస్ ఐ మహేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సోమవారం రోజు హెల్మెట్ లేకుంటే గ్రామం లోకి ప్రవేశం లేదంటూ హెచ్చరిక బ్యానర్స్ ఏర్పాటు చేస్తూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని అవగాహనా ఏర్పాటు చేస్తూ ఖిలా వరంగల్ ద్వారా గ్రౌండ్ దగ్గర, హనుమాన్ సెంటర్ మరియు కోట కింద బ్యానర్లు కట్టించి అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా ఇంటికి చేరాలని కోరారు. ముఖ్యంగా హెల్మెట్ తప్పకుండా వదలని లేని పక్షం లొ కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..

అనంతరం రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

1) బోగి సువర్ణ సురేష్ చైర్మన్ 9949721328
2) బోయిని దూడయ్య 99858422112
3) మేకల కుమారస్వామి రిటైర్ ఎంప్లాయి 9948645001
4) సంగరాబోయిన చందర్ వ్యాపారి 9704242640
5) బేడిద వీరన్న వ్యాపారి 9704242965
6) మీడిదుల రాణి వ్యాపారి 63028 15558
7) కలకొట్ల శ్రీలత గృహిణి 7993761335
8) బంగారి శ్రీనివాస్ గుడి చైర్మన్ 9948317348
9) వనపర్తి కర్ణాకర్ రైతు 9701647474
10) బోయిని ప్రసాద్ వ్యాపారి 9949304707

ఈ కార్యక్రమం లొ కమిటీ సభ్యులతో పాటు స్థానికులు ప్రతాప్, రాజమల్లు, బోలెషా, అభిషేక్, హష్రాఫ్ ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.. తహశీల్దారు రాంప్రసాద్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**



ఖమ్మం జిల్లా నేలకొండపల్లి:ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతగా తీసుకుని, త్వరగా పరిష్కరించాలని నేలకొండపల్లి తహశీల్దార్ రాంప్రసాద్ అన్నారు.సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన బాధితుల నుంచి వినతులు స్వీకరించారు.భూ సమస్యలతో కూడిన రెండు ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజా వినతులపై అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ఇటీవల మండల తహసీల్దారు గా బాధ్యతలు స్వీకరించిన రాంప్రసాద్ తనదైన శైలిలో కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ప్రజలకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. కోనో కార్పస్ మొక్కలపై ప్రత్యేకంగా దృష్టి సారించి వాటి పై అందిన ఫిర్యాదు దృష్ట్యా తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎర్రయ్య,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు...

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష లో పాల్గొన్న.

## వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష విరమించే కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి పోచమ్మ మైదాన్ సెంటర్లో రైతులకు కేంద్రం అన్యాయం చేస్తుందంటూ చేపట్టిన దీక్ష విరమణ కార్యక్రమకి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం ఇక్కడ రైతులను మోసం చేస్తూ విదేశాలలో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ తక్షణమే చీకటి ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆదరణలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజనాల శ్రీహరి అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ యువజన జిల్లా అధ్యక్షులు కొరవి పరమేష్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దిలీప్ ూ్యా.. జ.+. ా సప్న. ఏలియా గౌడ్ తో పాటు నాయకులు వందమంది కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు కందికొండ మోహన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రంగశాయిపేట, శంభునిపేట బస్తీ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయ ప్రాంగణంలో నేడు (మంగళవారం) సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షుడు కందికొండ మోహన్ పిలుపునిచ్చారు. సోమవారం రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణం కమ్యూనిటీ భవనంలో హిందూ సమ్మేళన కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించే హిందూ సమ్మేళన కార్యక్రమానికి హిందువులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. హిందువులను ఐక్యం చేయాలనే సంకల్పంతో, హిందుత్వ సమైక్యత వాదాన్ని చాటుతూ మన భారత దేశాన్ని విశ్వగురువుగా నిలపాలానే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా అధ్యాత్మిక గురువులు శ్రీ స్థిత ప్రజ్ఞానంద సరస్వతి, ముఖ్య వక్తగా అఖిలభారత వనవాసి కళ్యాణ పరిషత్ మార్గదర్శి పొన్నపల్లి వెంకట రామ సోమయాజులు, మహిళా వక్తగా విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు బోయినపల్లి రాధ పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. రంగశాయిపేట, శంభునిపేట బస్తి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ హిందూ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా భారీ ఎత్తున తరలిరావాలని, కార్యక్రమాన్నిష విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మేళన సమితి బాధ్యులు మండల మొగిలి, శెంకేసి కిషోర్, పాకాల చక్రపాణి, దేవులపెల్లి శ్రీనాథ్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ ఎం.ఎస్.వి. కృష్ణారెడ్డి ఎన్నిక

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కాకినాడ రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడిగా డా. ఎం.ఎస్.వి. కృష్ణారెడ్డి ఎన్నిక కావడం పట్ల నగరంలో హర్షం వ్యక్తమవుతోంది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విశేష గుర్తింపు పొందిన ఆయనకు ఈ పదవి లభించడం ప్రత్యేకంగా నిలిచింది. గొల్లల మామి డాడకు చెందిన డాక్టర్ కృష్ణారెడ్డి ప్రముఖ వ్యాపార వేత్తగా, కాకినాడ సితార రెస్టారెంట్ అధినేతగా కొనసాగుతూ, రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడలో లీగల్ మరియు క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా సేవలు అందిస్తు న్నారు. విద్య, వైద్య, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించారు. ప్రపంచ వ్యాప్తంగా 150కు పైగా దేశా లలో విస్తరించి ఉన్న రోటరీ సంస్థలో భాగమైన కాకినాడ రోటరీ క్లబ్ గోల్డెన్ జూబ్లీకి సుమారు 75 సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ దీర్ఘకాల చరిత్రలో గొల్లల మామిడాడ ప్రాంతానికి చెందిన వ్యక్తి ఈ పదవిని అధిరోహించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం కాకినాడ అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లా డుతూ, డాక్టర్ ఎం.ఎస్.వి. కృష్ణారెడ్డి ఎన్నిక ఒక అపూర్వ ఘట్టమని, చరిత్రాత్మక సందర్భంగా అభివర్ణించారు. క్రమశిక్షణ, కమిట్‌మెంట్, విద్యార్హతలు, మిత్రుల సహకారం ఆయనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని పేర్కొన్నారు. గతంలో రోటరీ గవర్నర్‌గా సేవలందించిన మల్లిడి వీరభద్రారెడ్డి మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించారని, అదే విధంగా డాక్టర్ కృష్ణారెడ్డి కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి రోటరీ చరిత్రలో ప్రత్యేక ముద్ర వేయాలని ఆకాంక్షించారు. జూలై 1న పదవీ బాధ్యతలు స్వీకరించ నున్న ఆయన, సమాజానికి ఉపయోగపడే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని బుచ్చిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో గురుకులాల ప్రభంజనం.

సత్తా చాటిన నర్సంపేట మైనారిటీ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు.

కృషికి తగిన ఫలితం దక్కింది.

గురుకుల కళాశాల ఇంచార్జి కల్పనాదేవి చౌహన్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం ఇంటర్2026 ఫలితాలను విడుదల చేసింది. ఈ ఫలితాల్లో గురుకుల కళాశాలలు ప్రభంజనం సృష్టించాయి. అందులో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలోని మైనారిటీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 17 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు ( 94 %) ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగంలో మొత్తం 22 మంది విద్యార్థులకు గాను 20 మంది (91 శాతం )ఉత్తీర్ణత సాధించారు.

మొత్తంగా 39 మంది విద్యార్థులకు గాను 36 మంది ఉత్తీర్ణులయ్యారు. అటు మొదటి సంవత్సరం లోను విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంపీసీ విభాగంలో 22 మంది విద్యార్థులకు గాను 17 మంది విద్యార్థులతో 77% ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ లో 23 మంది విద్యార్థులకు గాను 16 మందితో 70% ఉత్తీర్ణత సాధించారు. మొత్తంగాయి ఇంటర్ మొదటి సంవత్సరంలో 55 మంది విద్యార్థులకు గాను 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం సాత్విక 978 మార్కులతో, సమీనా 963 మార్కులతో బైపీసీ విభాగంలో టాపర్ లుగా నిలిచారని నర్సంపేట గురుకుల జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ కల్పనాదేవి చౌహన్ తెలిపారు. ఎండి అఫ్రీన్ ఎంపీసీ 960 మార్కులు ఎండి హుమేరా (బైపీసీ) 957, ఎం హన్సిక (బైపీసీ) 948, ఎస్.కె చినత్ (ఎంపీస 943, కే మనీషా (ఎంపీసీ) 941, బి. అంజలి (బైపీసీ) 939, ఎండి సానియా (ఎంపీసీ) 937, పి వర్ష (బైపీసీ) 928, ఆర్. జానకి (బైపీసీ) 924, మార్కులతో టాపర్లుగా నిలిచారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో జి పూజిత ఎంపీసీ లో 470 మార్కులకు గాను 460 మార్కులు సాధించి టాపర్గా నిలవగా కే. మయూరి 455, ఎండి సమీనా 453, ఎస్ కే రషీత 413, మార్కులు మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్బంగా మైనారిటీ బోర్డు, జిల్లా నోడల్ అధికారులు, ప్రిన్సిపాల్ శ్రీపాలా, కాలేజీ ఆర్డినేటర్లు కల్పనాదేవి, స్వప్న, అధ్యాపకులు, పలువురు విద్యార్థిణీలను అభినందించారు.



కృషికి తగిన ఫలితం దక్కిందిలి

మైనారిటీ గురుకుల కళాశాల కోఆర్డినేటర్ కల్పనా దేవి చౌహన్ కళాశాలలో విద్యార్థుల చేత మెరుగైన ఫలితాలు రాబట్టడంలో చేసిన ప్రయత్నానికి తగిన ఫలితం దక్కిందని ఇంటర్ ఫలితాలు తెలిపాయి. అకాడమిక్ లో ప్రభుత్వం మైనారిటీ గురుకుల బోర్డు జిల్లా అధికారులు తెలిపిన సూచనలతో పాటు కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకుల సహకారంతో ఫలితాలు రాబట్టగలిగాము విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండడం వల్ల విద్యార్థులను పరీక్షల సమయంలో మానసిక భయాందోళనలకు దూరం చేశాము. విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలను రాసి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అధ్యాపకుల సూచనలు సరైన సమయపాలన క్రమశిక్షణ పాటించి విద్యార్థులు ఈ విజయాన్ని సాధించారు. ఇంటర్ ఊర్తి చేసిన విద్యార్థులు ఉన్నత చదువులతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి.

# ప్రజలకు ఉచితంగా మరిన్ని వైద్య సేవలు అందించాలి

రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల

ఖమ్మం, నీలగిరి వార్త, ఏప్రిల్ 13: ప్రజలకు మరిన్ని వైద్య శిబిరాల ద్వారా ఉచిత వైద్య సేవలు అందించాలని రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నగర పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం జరిగిన సభలో రాయల మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు వైద్యులు చేస్తున్న కృషిని అభినందించారు. హైదరాబాద్ కు చెందిన యశోద వైద్య బృందం ఆధ్వర్యంలో ఖమ్మం వాసన్ ఐ కేర్ సాయి కేస్ డెంటల్ వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు ఈ శిబిరంలో దాదాపు 500 మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గుర్రాలపాడు ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర మహేష్ ల్యాబ్ ఫ్యాక్టరీ ఓనర్ అసోసియేషన్ కార్యదర్శి గోపాలరావు, కోశాధికారి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ వైద్యులు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు అదాలతో నరేంద్ర గౌరవ సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు వెంపటి ఉపేందర్ అధ్యక్షులు సున్నావతి కిషన్ కార్యదర్శి జానీ పాషా కోశాధికారి ఆకుల సైదులు ఉపాధ్యక్షులు ఎస్కే నజీర్ భాష కాత్రం గిరి గోవిందు భద్రం రామమూర్తి నరసింహారావు రఘు దుర్గారావు వీరబాబు తదితరులు పాల్గొన్నారు





# ఇంటర్ ఫలితాల్లో ఏకశిలా జూనియర్ కాలేజ్ విద్యార్థిని ప్రభంజనం.

ఎంపీసీలో 994/1000 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన.

పొక్కుల శ్రీ కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వరంగల్ నగరంలోని కొత్తవాడ ఫస్ట్ బ్యాంకు కాలనీలోని ఏకశిలా జూనియర్ కాలేజ్ లో ద్వితీయ సంవత్సరం అభ్యసిస్తున్న ఎంపీసీ విద్యార్థిని పొక్కుల శ్రీ కావ్య 994 మార్కులతో సత్తా చాటింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తోపాటు కాలేజీ సిబ్బంది శ్రీ కావ్యను పూల బొకేతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొక్కుల శ్రీ కావ్య తండ్రి పొక్కుల రజనీకాంత్ పాల్గొన్నారు. కాలేజ్ యజమాన్యం సిబ్బంది విద్యార్థిని తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం.

## పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల పరిధిలో నిర్వహించబడుతున్నాయి.

ఈ నేపథ్యంలో సోమవారం హనుమకొండలోని కాలోజి కళాక్షేత్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను రక్షించవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం, మితిమీరిన వేగంతో వాహనాలు నడపకపోవడం వంటి ప్రాథమిక నియమాలను తప్పనిసరిగా పాటించాలి. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలి. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెంచి ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. అనంతరం రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.

పోలీస్ జాగృతి బృందం , తెలంగాణ సాంస్కృతిక సారథి, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు రోడ్డు భద్రతపై నిర్వహించిన ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకుని, ప్రజల్లో అవగాహన పెంపొందించాయి. అంతకుముందు పోలీసుల ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లో వరంగల్ కమిషనరేట్ పలు ప్రాంతాల్లో జరిగిన ఘోరమైనరోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ఏర్పాటు చేసి, సదరు వాహనం రోడ్డు ప్రమాదానికి గురి కావడానికి గల కారణాలు, ట్రాఫిక్ పోలీసులు వినియోగించే సామాగ్రి ని పోలీస్ అధికారులు ఎంఎల్సీ, పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్లుకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ధార కవిత, అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, రవి, అదనపు డిసిపి ప్రభాకరరావు, ఏఎస్పీ శుభం, ట్రాఫిక్ ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహారావు, ప్రశాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, సుజాత, టి.టి.సి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హనుమకొండ, కేయుసి, సుబేదారి ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, రవికుమార్, రంజిత్‌తో పాటు పోలీసు, రవాణా, రెవెన్యూ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## మరిమడ్ల ధర్మారం మల్కాపేట అంగన్వాడి కేంద్రంలలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలలోని మరిమడ్ల ధర్మారం మల్కాపేట అంగన్వాడి కేంద్రంలలో పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పుట్టినప్పటి నుంచి ఆ సంవత్సరం పిల్లలు పోషకాహారం తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లల పూర్వ ప్రాథమిక విద్య తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భవతులకు శ్రీమంతం, ఆరు నెలల నిండిన పిల్లలకి అన్నప్రాసన, ప్రీస్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మరియు అంగన్వాడి కేంద్రంలో బాలమేల ( అన్యువల్ డే ప్రోగ్రాం) నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల స్వాతి శ్రీనివాస్ ఉపసర్పంచ్ అక్కనపల్లి శేఖర్ పంచాయతీ సెక్రెటరీ విజయ్ అంగన్వాడి టీచర్లు ఎస్ లక్ష్మి, బి లక్ష్మి ధర్మారం సెక్టార్ పరిధి లో ధర్మారం మల్కాపేట అంగన్వాడి కేంద్రంలలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఇచ్చట ఐసిడిఎస్ సూపర్వైజర్ కనుకలక్ష్మి ముఖ్య అతిథిగా సర్పంచ్ మిర్యాలకర్ బాలాజీ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్లు చంద్రకళ రమాదేవి అరుణ మరియు మల్కాపేట అంగన్వాడి కేంద్రంలో వంటల పోటీ నిర్వహించి పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఇచ్చట అంగన్వాడి టీచర్ అంజలి ఆశ వర్కర్ తల్లులు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.







## ‘అరైవ్ అలైవ్’’ అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం

**ఏప్రిల్ 13 నుంచి కామారెడ్డి జిల్లాలో విస్తృత కార్యక్రమాలు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నారు. పోలీస్, రవాణా, ఆర్ & బి, విద్య, వైద్య శాఖల సమన్వయంతో “అరైవ్ అలైవ్” ఇతివృత్తంతో ఏప్రిల్ 13 నుండి 18 వరకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడం అత్యంత అవసరమని, ప్రణాళికలో భాగంగా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పాదచారులు, వాహనదారులకు రహదారి భద్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు తమ పూర్తి శక్తి సామర్థ్యాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## హజ్ యాత్రికుల కోసం శిక్షణ శిబిరం మరియు వైద్య శిబిరం నిర్వహణ

**ముఖ్యఅతిథిగా మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా హజ్ సొసైటీ ఆధ్వర్యంలో దేవునిపల్లి లోని లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్‌లో ఈ ఏడాది హజ్‌కు వెళ్లనున్న యాత్రికుల కోసం హజ్ శిక్షణ శిబిరం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరం మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగగా, జిల్లాకు చెందిన హజ్ యాత్రికులందరూ పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.

ఈ శిక్షణ శిబిరాన్ని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమాశ్రీనివాస్ కూడా పాల్గొని యాత్రికులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పండితులు హజ్ యాత్రకు సంబంధించిన ముఖ్యమైన ధార్మిక నియమాలు, విధి విధానాలు, హజ్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ప్రయాణ ఏర్పాట్లు, వసతి, రవాణా తదితర లాజిస్టిక్ అంశాలపై యాత్రికులకు సమగ్ర అవగాహన కల్పించారు. హజ్ యాత్రలో ఎదురయ్యే సమస్యలు, వాటికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా స్పష్టంగా వివరించారు. మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, ప్రత్యేక కూర్చోవడం మరియు మార్గనిర్దేశం ఏర్పాటు చేయడం విశేషం. శిక్షణ శిబిరంలో పాల్గొన్న హజ్ యాత్రికులు తమ సందేహాలను నేరుగా మత పండితులు, నిర్వాహకులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణ శిబిరం వల్ల హజ్ యాత్రను సక్రమంగా, భక్తి భావంతో, సురక్షితంగా నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందని యాత్రికులు తెలిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లే ప్రతి యాత్రికుడికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. మక్కాలో కూడా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సహాయ సేవలు, సౌకర్యాలు అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొని శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేశారు.



## అనంతపల్లి గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అనంతపల్లి సర్పంచ్ చిలక బాబు ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించడం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మనం కొన్ని పాటించవలసిన నియమాలు ఎలా ఉన్నాయి సీటు బెల్టు ధరించడం, హెల్మెట్ ధరించడం, స్పీడ్ లిమిటెడ్ పాటించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు, ఓవర్ స్పీడ్ చేయకపోవడం, రోడ్డు నివాహరణ పాటించడం, వాహన నిర్వహణ ,డ్రైవర్ శిక్షణ, ప్రజలకు అవగాహన ఉండాలి మత్తు పానీయాలు డ్రింక్ తాగి వాహనాలు నడపవద్దు ,హెల్మెట్లలేనిది డ్రైవింగ్ చేయవద్దు, మన కోసం మన పై ఆధారపడి ఉన్న వారి కోసం చాలా జాగ్రత్తగా తీసుకుందాము ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత,గ్రామ ఉపసర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్ వార్డ్ మెంబర్స్ ఐతం అంజయ్య ,స్వర్గం కిరణ్ ,కంబాల లక్ష్మి మొగ్గయ్య, అంగన్వాడి టీచర్ బైరి లత, ఆశా వర్కర్ యశోద, రాజిరెడ్డి, బైరీ సునీత, భీమని మౌనిక, సంజీవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## రుద్రవరం అంగన్వాడి కేంద్రంలో 8వ పోషణ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముఖ్య అతిథిగా సర్పంచ్ ఊరడి సునీతా రాజారెడ్డి పాలకవర్గం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు 8వ పోషణ పక్వాడ్ లో భాగంగా అంగన్వాడి కేంద్రం రుద్రవరంలో సర్పంచ్ స్థానికంగా లభించే ఆహర పదార్థాలు, కూరగాయలు ఆకుకూరలు, బొప్పాయి జామ. వంటి పండ్లు ఉపయోగాలు తెలియచేసారు సర్పంచి ఊరడి సునీతా రాజారెడ్డి, ఉపసర్పంచ్. బెజాగం. మహేష్ సుప్రవైజార్ శశి కిరణ్మయి వార్డు సభ్యులు తునికి స్వరూప నరేష్ అడ్వకేట్ నడిగొట్ల హరికృష్ణ తల్లులు వంటల కార్యక్రమాలు నిర్వహించారు. వంటలు వండెటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియ చేయడం జరిగింది. అన్నారు అంగన్వాడి టీచర్ విజయ ఆయాలు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.





## ఇంటర్మీడియట్ 2026 ఫలితాలలోఎస్ వి జె సి విద్యాసంస్థల విజయ దుందుభి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ లో వెలువడిన ఇంటర్- 2026 ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో మా యొక్క కరీంనగర్ ఎస్ వి జె సి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు నేడు ప్రకటించిన ఫలితాలలో ఎస్ వి జెసి జె సీ జూనియర్ కళాశాల చైర్మన్ గారు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన పలితాలను రాబట్టారు అంకితభావంతో కృషి చేస్తే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో నాఖ తమన్నా 992, బోరే వెన్నెల 992, కుడుదుల్ల సహస్ర 989, సిరిపురం వంశీ 989, బుర్ర తన్వి 987, బరిగెల సంజయ్, 987 పూరెల్ల సంజన 986, నల్లవెల్లి అరుణ్ తేజ 986, బోడ హరిణి 986, సాధుల రాజకుమార్ 985, చెల్లారం రాజశేఖర్ రెడ్డి 984, శైలేంద్ర ఆర్థిక 984, లింగంపల్లి మనోజ్ 98,3 యాంసాని భక్త ప్రహల్లాద 981, ఆశాడపు హర్షవర్ధన్ 981. బైపీసీ విభాగంలో పాగా సహస్ర 994, ముస్త్యాల స్పందన 991, అనికేత్ మిశ్రా 991 హన్మకొండ నాగేశ్వరి 989, లంక శ్రీవల్లి 986, ఒగ్గు శ్రీనిధి యాదవ్ 984, దాసరి శివకుమార్ 980.మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం నందు గుగ్గిళ్ళ గ్రీష్మ 468, సాయిల్లా సాయి కీర్తన 467 దర్శనాల శివాంజలి 466, దుర్గం త్రిక 465, నల్ల సింధు 465, పరాంకుశం శ్రీ హర్ష 465, బండారి సమీక్ష 464, కర్ల సాయి స్మిత 464, ఏనుగుల అభినవ్ 462, కోన అఖిల 462, కోట పూజిత 462, అభిరామ్ నాయక్ 461, అజ్మీర హనుమంత్ 460. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో ముల్కల ఉమాదేవి 435, నా. హర్షిత 434, +. అమూల్య 432 మొదటి సంవత్సరం సీఈసీ భాగంలో జవ్వాజి ఈశ్వర వదన్ 490, సిహెచ్ అనూష 489, కొండ దక్షిత 486.నాణ్యమైన కార్పోరేట్ సాయి విద్యను తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలని ఉద్దేశంతో శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థల నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు చిహ్నంగా నిలవడం సంతోషంగా ఉందన్నారు, అహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని తెలిపారు పటిష్టమైన ప్రణాళికలతో పాటు నిరంతర పర్యవేక్షణ, అధ్యాపకుల అత్యుత్తమ బోధన, విద్యార్థుల పట్టుదల అహర్నిశల కృషి ఫలితంగా శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు మరియు అత్యుత్తమ ఫలితాలతో విజయం సాధించారని తెలిపారు ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి జేఈఈ పోటీ పరీక్షల లో విద్యార్థులు ర్యాంకులు సాధించి విద్యాసంస్థ యొక్క ఆణిముత్యాలుగా నిలుస్తున్నారు అని తెలిపారు అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఈ ఘనవిజయం లో పాలుపంచుకున్న తమ అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ ఉట్కూరి మహేందర్ రెడ్డి ఎస్విజేసి బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ఎస్విజేసి బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కె.రాంరెడ్డి డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ వంగల సంతోష్ రెడ్డి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.



# బౌరంపేట్ సర్వే నెంబర్ 166/1లో 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా నుంచి స్వాధీనం చేసుకోవాలి..







### జిల్లా అడిషనల్ కలెక్టర్ కు పిర్యాదు చేసిన ఆకుల సతీష్ టీమ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ఈరోజు జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో మెడ్చల్--మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి బౌరంపేట్ గ్రామం, గండిమైసమ్మ--దుండిగల్ మండల పరిధిలోని సర్వే నం. 166/9 చూపిస్తూ, దాదాపు 100 కోట్ల విలువ కలిగిన సర్వే నెంబర్ 166/1లో ఆక్రమించుకొని తప్పుడు ఉత్తర్వులతో దక్కించుకోవడానికి ప్రయత్నం పై అడిషనల్ కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత కలెక్టర్ ప్రోసీడింగ్స్ నం. ూ1/899/2024, తేదీ 17-01-2026 ద్వారా ఎక్స్ సర్వీస్ మెన్ నరసింహారావు భూమిని రత్న ప్రభావాలకు అమ్మడం వారి నుంచి జీవన్ రెడ్డి కొనుగోలు చేసిన పట్టాకి ప్రభుత్వ భూమి లేకపోవడంతో సర్వే నెంబర్ 166/1 విలువైన ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకొని భూమి ఆక్రమించుకొని అక్రమ సక్రమం చేసుకోవడానికి ఉత్తర్వులు చట్టబద్ధంగా విరుద్ధం అని సంబంధిత చట్టాల ప్రకారం నోటీసులు ఇవ్వకుండా, సర్వే నిర్వహించడం, తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, 1923 నిబంధనలను ఉల్లంఘించడం జరిగిందని,అలాగే, సర్వే నం. 166/9 లో 4.38 ఎకరాల భూమి అసలు ఎక్స్-సర్వీస్ మెన్‌కు పట్ట కేటాయించడం భూమి లేకపోవడం, కానీ మూడుసార్లు ఎన్వోసీ లేకుండా ఎక్స్ సర్వీస్ మెన్ పట్టా అమ్మకం చేయడం ఆంధ్రప్రదేశ్ అస్సైన్డ్ లాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్ఫర్స్) చట్టం, 1977 ప్రకారం చెల్లవని తక్షణమే ఎక్స్ సర్వీస్ మెన్ పట్టా రద్దు చేయాలని,ఇంకా సమీప ప్రభుత్వ భూమిని సర్వే నం. 166/1గా చూపిస్తూ అక్రమంగా ఆక్రమణ చేసి బరంపేట నుండి ఔటర్ రింగ్ రోడ్డు కత్వ చెరువు నానుకొని దాదాపు 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి2024 కబ్జా చేసుకొని దానినే 166/9/2 సక్రమం చేసుకోవడానికి కలెక్టర్ తో ఉత్తర్వులు ఇప్పించుకోవడం చట్టం విరుద్ధం, ఆక్రమణ మరియు ఫెన్సింగ్, వాటిని వెంటనే తొలగించి, ఈ భూమిని ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేయడం. ఎక్స్ సర్వీస్ మెన్ కి భూమి కేటాయించడానికి ప్రామాణికమైన, +.ా.వీం. చీశీ. 307, రెవెన్యూ (అసైన్‌మెంట్) శాఖ, తేదీ 06-06-2013 , సెక్షన్ 8 ప్రకారం ప్రభుత్వ భూముల కేటాయింపు రాష్ట్ర ప్రభుత్వ(క్యాబినెట్ ఆమోదం) పరిధిలోనే ఉంటుందని, జిల్లా స్థాయి అధికారులకు స్వతంత్ర అధికారం లేదని ఫిర్యాదులో ప్రస్తావించబడింది.హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న ఈ భూమి అధిక ప్రజా విలువ కలిగినదిగా అక్రమంగా ప్రభుత్వ భూమి ఎక్స్ సర్వీస్మెన్ పట్టతో ఆక్రమణ మరియు అక్రమ నిర్మాణాలు మరియు కలెక్టర్ తప్పుడు ప్రొసీడింగ్స్ రద్దు చేయడమే కాకుండా దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందిముఖ్యమైన డిమాండ్స్.సంబంధిత ప్రోసీడింగ్స్‌పై సమగ్ర విచారణచట్టవిరుద్ధమైన భూ ఉపవిభజనలను రద్దు చేయాలని,అసైన్డ్ భూముల అక్రమ బదిలీలను రద్దు చేసి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవడం,ప్రభుత్వ భూములపై జరిగిన ఆక్రమణలను గుర్తించి తొలగించడం,ప్రభుత్వ భూములను సంరక్షించడంప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని, బౌరంపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల స్థాపన కోసం తగిన ప్రభుత్వ భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు, తక్షణమే ప్రభుత్వ భూమి రక్షించడానికి కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దుచేసి ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్న జీవన్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని లేనియెడల గురువారం/ శుక్రవారం పెద్ద ఎత్తున ఎమ్మార్వో ఆఫీస్ ముందు ప్రభుత్వ స్థలం కోసం ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, ఎల్ల స్వామి, కృష్ణారెడ్డి, బరంపేట వాసులు పాల్గొన్నారు.వాసవి కన్స్ట్రక్షన్ లో కోమటికుంట చెరువు ఎఫ్ టి ఎల్/ఆఫర్ జోన్ 8 ,9 బ్లాక్లో రెవెన్యూ ఇరిగేషన్ రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని నిర్మాణం కొనసాగించడం పై అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడమే కాకుండా చెరువు ఫుల్ ఎఫ్ టి ఎల్ ఆక్రమించుకున్న వరికి బదులాయింపు చేస్తామని పేపర్ లోనే చూపించారు కానీ ఏమి చేయకుండా నిర్మాణం కొనసాగిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు చెరువులు రక్షించడానికి తక్షణమే నిర్మాణ పనులు ఆపివేయాలని కోరడం జరిగింది..

## జీడిమెట్ల ట్రాఫిక్ పోలుసుల ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### ఏ.సి.పి జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ శ్రీ కె. వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా, ఏ.సి.పి జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ శ్రీ కె. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో, "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని దుండిగల్ గ్రామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో , హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, హెల్మెట్ స్ట్రాప్ సరిగా ధరించకపోతే జరిగే ప్రమాదాలు, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ వినియోగం వంటి అంశాలపై వీడియోలను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ కె. వెంకట్ రెడ్డి గారు, ఏ.సి.పి జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్, శ్రీ శంకర్ రెడ్డి గారు, ఏ.సి.పి మేడ్చల్ డివిజన్, శ్రీ వెంకటేష్ నాయక్ గారు, డిప్యూటీ కమిషనర్ దుండిగల్ సి.ఎం.సి, శ్రీ అన్వేష్ రెడ్డి గారు, డి.ఈ దుండిగల్ సి.ఎం.సి, ఏ.ఈ శ్రీ సురేందర్ నాయక్ గారు, శ్రీ కవళి గణేష్ గారు, మాజీ సర్పంచ్ దుండిగల్, శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు, గ్రంథాలయ చైర్మన్, శ్రీ ముత్యం రెడ్డి గారు, డి.సి.సి తదితరులు పాల్గొన్నారు







## చౌదర్‌గూడ విద్యార్థిని వర్షిక అద్భుత ప్రతిభ

### 996 మార్కులతో టాపర్‌గా రికార్డు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

చౌదర్ గూడ గ్రామానికి చెందిన తాడిశెట్టి అశోక్ కుమార్ కూతురు వర్షిక ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో అసాధారణ ప్రతిభ కనబరిచింది. మొత్తం 1000 మార్కులకు గాను 996 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచి అందరి ప్రశంసలు అందుకుంటోంది.పట్టుదల, కష్టపడి చదవడం, సమయపాలనతో వర్షిక ఈ ఘనత సాధించిందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తెలిపారు. ఆమె సాధించిన ఫలితం గ్రామానికే కాకుండా మొత్తం నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది.
వర్షిక విజయంతో కుటుంబ సభ్యులు ఆనందంలో మునిగిపోయారు. గ్రామస్తులు, బంధువులు ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నారు.




# ఇసుక లారీ, స్కూటీ ఢీ కొని ఘోర రోడ్డు ప్రమాదం

### - భార్య, భర్త, కూతురు మృతి


### - ప్రాణాలతో బయట పడ్డ కుమారుడు

**తాండూరు, ఏప్రిల్ 13 నీలగిరి వార్త :**

ఇసుక లారీ, స్కూటీ ఢీ కొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త, కూతురు మృతి చెందగా గాయలతో కుమారుడు ప్రాణాలతో బయట పడ్డారు.ఈ సంఘటన సోమవారం ఉదయం పెద్దేముల్ మండలం తట్టెపల్లి సమీపంలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....జహీరాబాద్‌కు చెందిన కవిరాజ్(40) ,భార్య పావని(35), కుమారుడు కార్తిక్(13), కూతురు కీర్తన(11)తో కలిసి అత్తాగారి ఊరు అయిన పెద్దేముల్ మండలం రుక్మాపూర్‌కు వచ్చారు. పిల్లలకు పరీక్షలు ఉన్నాయని సోమవారం ఉదయం రుక్మాపూర్ నుంచి కవిరాజ్ స్కూటీపై భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జహీరాబాద్‌కు బయల్దేరారు. మార్గ మధ్యలోని పెద్దేముల్ మండలం తట్టెపల్లి సమీపంలోకి రాగానే జహీరాబాద్ వైపు నుంచి వస్తున్న ఓ ఇసుక లారీ స్కూటీని ఢీ కొట్టింది. ప్రమాదంలో స్కూటీపై ఉన్న కవిరాజ్‌తో పాటు భార్య, కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. కుమారుడు గాయాలతో బయటపడ్డాడు. తల్లీ,తండ్రి వద్ద కుమారుడు ఏడవడం చూసి పలువురు కంట తడి పెట్టారు. గమనించిన స్థానికులు పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడుని చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పెద్దేముల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.






## మియాపూర్ డివిజన్‌లో ప్రజల కష్టాలు చర్యలు తీసుకోవాలని డి సి కి వినతి పత్రం.

**మియాపూర్ నీలగిరి వార్త**


మియాపూర్ డివిజన్-108 పరిధిలో హెచ్ఎంటి నుంచి జేపీ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రతి గురువారం నిర్వహించే వారాంత మార్కెట్ కారణంగా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారు.విశ్వనాథ్ గార్డెన్ సమీపంలో ఫంక్షన్లు ఉన్నప్పుడు ట్రాఫిక్ పూర్తిగా అదుపు తప్పుతోంది. అత్యవసర సేవలకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది ఇది ప్రాణాలకు ప్రమాదం కలిగించే పరిస్థితి.ఇంకా ఫుట్‌పాత్‌లపై అక్రమ ఆక్రమణల వల్ల పాదచారులు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఇది ప్రమాదకరం ఈ సమస్యలపై మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. వారిస్పష్టమైన డిమాండ్లు:వారాంత మార్కెట్‌ను వెంటనే ప్రత్యామ్నాయ ప్రదేశానికి మార్చాలిట్రాఫిక్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలి ఫుట్‌పాత్ ఆక్రమణలను వెంటనే తొలగించాలి ప్రజల సమస్యల పరిష్కారం కోసం మా పోరాటం ఆగదు అని మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులుగుండె గణేష్ ముదిరాజ్ జాజేరావు శ్రీనివాస్,దర్గాశేఖర్ లు తెలియజేశారు.




## మై భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో కన్హ శాంతి వనంలో ఘనంగా మై భారత్ బడ్జెట్ క్విస్ట్ ప్రోగ్రాం విజయవంతం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

మేరా యువ భారత్ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో నందిగామ మండలం లోని కన్హశాంతి వనంలో గత రెండు రోజులుగా బడ్జెట్ క్విస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి బడ్జెట్ పై వ్యాస రచన ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన 1200 మంది యువకులు పాల్గొన్నారు. 13ఉదయం కన్హ శాంతి వనం - దాజి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బడ్జెట్ క్విస్ట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా గారు పాల్గొన్నారు భారత ప్రభుత్వం యువజన మరియు క్రీడా వ్యవహారాలు మంత్రిత్వ శాఖ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టడం బడ్జెట్ లో యువతను భాగస్వామ్యం చేయడం బడ్జెట్ క్విస్ట్ పై యువత అవగాహనతో ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కేంద్ర యువజన శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ గారు విడియో కన్ఫిరెన్స్ ద్వారా యువతకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. చంద్రా రెడ్డి గారు. మై భారత్ తెలంగాణ తమిళనాడు రాష్ట్రాల డైరెక్టర్ లు అన్వేష్ గారు. సెంతిల్ గారు ఎన్ ఎస్ ఎస్ రిజినల్ డైరెక్టర్ రామకృష్ణ రావు. రంగారెడ్డి డి. వై. ఒ ఐజయ్య గారు. దిలీప్ రెడ్డి గారు. వైద్యనాథ రావు గారు. వేణు భగవాన్ గారు. మేర యువ భారత్ కార్యకర్తలు. మై భారత్ తెలంగాణ తమిళనాడు జిల్లాల యువజన అధికారులు మరియు యూత్ ఐకాన్స్ యువకులు తదితరులు పాల్గొన్నారు.....



# కోదాడ లో ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం.

విద్యారంగ సమస్యల పై టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం...

ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు యూటీఎఫ్ నిరంతర పోరాటం...

జిల్లాకార్యదర్శులు నాగేశ్వరావు, పాండు రంగా చారి...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్**

మునగాల:విద్యారంగ సమస్యల పై టీఎస్ యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎన్ నాగేశ్వరరావు, పి పాండు రంగాచారి, లు అన్నారు.సోమవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణ లో టి ఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. యూటీఎఫ్ ఆవిర్భావం నుండి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ విద్యారంగ పరి రక్షణ కు యూటీఎఫ్ సభ్యులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా అనంత గిరి ఎంఇఓ తల్లాడ శ్రీనివాసరావు, చిలుకూరు ఎంఇఓ నరసింహ రెడ్డి లు యూటీఎఫ్ చేస్తున్న పోరాటాలను అభినందించారు. జిల్లా కోశాధికారి సీనియర్ నాయకులు టి. ఏ జనార్ధన్ పతకాన్ని ఆవిష్కరించారు.
ఈకార్యక్రమంలో జిల్లామహిళా కార్యదర్శి జ్యోతి, సీనియర్ నాయకులు చందా శ్రీనివాసరావు, సనత్ కుమార్, పిడతల శ్రీని వాస్, డ్రా ఉపేందర్, రామారావు,




లక్ష్మీ నారాయణ,శ్రీదేవి ,కోదాడ డివిజన్ బాధ్యులు మండవ ఉపేందర్, సత్తార్,బాబు, విక్రమ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, బాల రాజు, శ్రీని వాస్ చారి, శ్రీ రంగా రాజు, సైది రెడ్డి, నందా, కిషోర్, బుల్లయ్య, కే శ్రీను తదితరులు ఉన్నారు.

# అర్కతల గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములును

## సన్మానించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**


మండల పరిధిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహం. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్కతల సర్పంచ్ గంజాయి రేణుక రాములను సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి సమక్షంలో సన్మానించడం జరిగింది.
ఆర్క తల సర్పంచ్ మాట్లాడుతూ ఇంతటి మంచి అవకాశాన్ని కల్పించిన పెద్దలు పోలీస్ రాంరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు నాపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కృషితో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు ఇంతటి భాగ్యాన్ని కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు సర్పంచ్ గంజాయి రేణుక రాములు పేర్కొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమానికి విచ్చేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని రాజంపేట మండల్ శివాయిపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమానికివిచ్చేసి ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన నిట్టూరి జనార్దన్ రావు దిక్షిత, కుటుంబ సభ్యులకు వస్త్రాలు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య బాలరాజ్, గ్రామా అధ్యక్షులు ఆనంద్ రావు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మామిళ్ల అంజయ్య,మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరి సుధాకర్, ఉపాధ్యక్షులు, పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు,పంపరి శ్రీనివాస్,సలీం, చాట్ల వంశీ, రవీందర్ గౌడ్,శ్రీధర్, బండారి శ్రీకాంత్,ఆబిద్,రాశేఖర్,బల్ల శ్రీనివాస్,శశి,రాహుల్ ఉన్నారు.




# కొదురుపాక అంగన్వాడి కేంద్రంలో 8 వ పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలోని నాలుగు అంగన్వాడి సెంటర్ల పరిధిలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు సుప్రవైజార్ నిర్మల ఆధ్వర్యంలో పోషణ పక్షంలో భాగంగా పౌష్టికాహారం స్థానికంగా దొరికే చిరుదాన్యాల ద్వారా పోషకాహారం తయారు చేయడం గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల వార్డు మెంబర్స్ ఏఎన్ఎం వినోద అంగనవాడి టీచర్స్ పద్మ చంద్రకళ లక్ష్మీ సూర్య ఆశలు శారద, మహేంద్ర ఆయా యశోద తల్లులు, బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు



# అనంతపల్లి గ్రామంలో పోచమ్మ దేవాలయం శంకుస్థాపన

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి కి గుడికి శంకుస్థాపన

భూదాత మరియు ఆర్థిక దాత బైరి నర్సయ్య శారద

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో సోమవారం గ్రామ దేవత అయిన పోచమ్మ అమ్మవారి కి గుడికి శంకుస్థాపన చేయడం జరిగింది ఈ అమ్మవారికి భూదాత మరియు ఆర్థిక దాత బైరి నర్సయ్య -శారద పోచమ్మ దేవాలయానికి శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ మన గ్రామంలో మొదటి దేవత అయిన పోచమ్మ అమ్మవారికి శంకుస్థాపన చేయడం జరిగింది మన గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాటు పాడి పంటలు మంచిగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకుందాం మనమందరం తోసినంత ఆర్థిక సహాయం చేద్దాం మీరందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేద్దామని నేను కోరుకుంటున్నా ను ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుజాత అనిల్ వార్డు మెంబర్స్ స్వర్గం కిరణ్, కంబాల లక్ష్మి, అయితము అంజయ్య మాజీ సర్పంచ్ అయితము అంజయ్య, జువ్వాడి మధుసూదన్ రావు, శైలేంద్ర నవీన్, బీడీల శంకరయ్య -బుధవ్వ,బైరి శంకరయ్య నీరజ బైరీయశోద ,బైరిసునీత, భీమని మౌనిక బుర్ర గంగవ్వ,బుర్ర లక్ష్మీరాజ్యం, తదితరులు పాల్గొని విజయవంత చేయడం జరిగింది.







# చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దుతా

## మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20 వార్డులను చెత్త రహిత వార్డులుగా తీర్చిదిద్దడంతోపాటు పట్టణాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ , సిబ్బందిని వెంట తీసుకొని వార్డుల పర్యటన చేశారు. ఈ సందర్భంగా కొత్త బస్టాండు వద్ద మురికి కాలువలు నిండిపోయి మురుగునీరు రోడ్డుపై చేరుతుందని తెలుసుకున్న ఆమె వెంటనే శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ కు సూచించారు. సిబ్బందితో వచ్చిన శానిటరీ ఇన్స్పెక్టర్ మురుగునీరును సాఫీగా పోయేందుకు సిబ్బందితో పనులు చేపట్టారు. పూర్తిస్థాయిలో మురుగునీరుని పారదోలే అంతవరకు మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అక్కడే ఉండి పర్యవేక్షిస్తూ పనులు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలు రోడ్డుపై చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని మునిసిపల్ ట్రాక్టర్ కు చెత్తను అందించాలని ఆమె సూచించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ గుత్తే జవానులు శరత్, రాజేష్, సిబ్బంది లు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

## కంప చెట్లను తొలగించిన నేరేడుగొమ్ము ఎస్సై నాగేంద్రబాబు

**నేరేడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త**

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకంగా మారిన కంప చెట్లను తొలగింపు చర్యలను నేరేడు గోమ్ము ఎస్సై నాగేంద్రబాబు సోమవారం సర్పంచ్ పులికంటి సుధాకర్ తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేరేడుగోమ్ము గ్రామ సమీపాన మూలమలుపుల ఇరువైపులా వద్ద దట్టంగా పెరిగిపోయిన కంప చెట్లను జెసిబి ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలమలుపుల వద్ద వచ్చే వాహనాలకు అడ్డుగా మారాయని రోడ్డు ప్రమాదాలను అరికట్టడం కోసం దట్టంగా పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు తెలిపారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి జిల్లా జాయింట్ కలెక్టర్,కు వినతిపత్రం అందజేసిన బీ.సీ.విద్యార్థిసంఘం నాయకులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 13**

మునగాల:సూర్యాపేట జిల్లా:విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు మరియు హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.



ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ, రాష్ట్రంలో అనేక మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్‌లు ఆలస్యమవ్వడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే హాస్టల్‌లలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని, హాస్టల్‌లలో ఆహారం, నీరు, వసతి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

అక్రమంగా తరలిస్తున్న పీడీఎఫ్ బియ్యం రవాణాను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అడ్డుకున్నారు. సోమవారం జాతీయ రహదారి-44పై ఉన్న భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, డీఎస్పీ శేఖర్ రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కిష్టయ్యల బృందం ముందస్తు సమాచారం ఆధారంగా తనిఖీలు చేపట్టగా, హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్తున్న లారీ అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, భారీగా పీడీఎఫ్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు బయటపడింది. అధికారులు లారీ నుంచి సుమారు 285-290 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ వ్యవహారం వెనుక హైదరాబాద్‌కు చెందిన నాగరాజు ఉన్నట్లు గుర్తించారు. లారీ డ్రైవర్ అసదుల్లా ఆలంను అదుపులోకి తీసుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పంచనామా నిర్వహించి ఎఫ్‌సీఐ గోదాంలకు తరలించారు. ఈ చర్యల్లో భిక్కనూరు ఎస్ఐ ఆంజనేయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డుపై వెళ్లాలి

**వాహనదారులు, ప్రజల భద్రతకు అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు అమలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ లో అరైవ్.. అలైవ్ కార్యక్రమం**

**గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు**

**భద్రత ప్రతిజ్ఞ, బ్లాక్ స్పాట్స్, ప్రమాదకర రోడ్ల గుర్తింపు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.
ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోలీసుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సోమవారం అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.రోడ్ సేఫ్టీ.. లైఫ్ సేఫ్టీ..రోడ్ సేఫ్టీ.. లైఫ్ సేఫ్టీ అని ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. వాకథన్, డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. ఈ వారంలో పోలీస్ శాఖ తరపున వివిధ కార్యక్రమాలు చేస్తామని వివరించారు. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ ఎక్కడైనా రోడ్లపై ఇబ్బందులు, గుంతలు, వీధి దీపాల సమస్య, రోడ్డు వెంట బావులపై నివేదిక పంపాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. అసలు ప్రమాదాలే జరవద్దని ఆకాంక్షించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి ప్రభాకర్, గ్రామ సర్పంచ్ శ్రీహరి, సర్పంచులు ఫోరం మండలాధ్యక్షుడు బోయిని దేవరాజ్, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎంపీటీసీ మృతి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని విలీన గ్రామమైన కోనాయిపల్లిలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయిని నర్సయ్య ఈరోజు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వెంటనే కోనాయిపల్లికి చేరుకుని, నర్సయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చుతూ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నర్సయ్య మరణవార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్‌తో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని నివాళులర్పించారు.





# దశాబ్దాల నిరీక్షణ కు విముక్తి కల్పించి , మహిళలకు పట్టంకట్టి పట్టాభిషేకం చేస్తుంది మోదీ ప్రభుత్వం.

**మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ లు చారిత్రక నిర్ణయం**

**బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

భారత దేశ రాజకీయాలలో మహిళా భాగా,స్వామ్యాన్ని పెంచే మహత్తర సంస్కరణకు సమయం ఆసన్నమైందని, దశాబ్దాల నిరీక్షణకు విముక్తి కల్పిస్తూ మహిళలకు పట్టం కట్టి పట్టాభిషేకం చేసే కార్యక్రమానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు , కార్పొరేటర్ చొప్పరి జయ శ్రీ అన్నారు. సోమవారం కరీంనగర్ లోని పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో చొప్పరి జై శ్రీ మాట్లాడారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నారి శక్తి వందన్ అధి నియం బిల్లును ఏప్రిల్ 16న పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. మహిళలకు 33 శాతం చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు.గత కాంగ్రెస్ పార్టీ మహిళలను రాజకీయ అవసరాలకే వాడుకుందని, మహిళలకు కాంగ్రెస్ రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించడానికి ఏ నాడు ఆలోచన చేసిన పాపాన పోలేదన్నారు. దశాబ్దాలు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ మహిళలకు చట్టసభల్లో హక్కులు కల్పించలేక పోయిందని , భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంమాత్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టి ఒక నూతన ఒరవడికి మార్గం చూపిందన్నారు. దీంతో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం ఉందని తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం ఎంతో చిత్తశుద్ధి తో పనిచేస్తుందన్నారు. దేశాభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కూడా కీలకంగా మారిందని , ఆదిశ లోనే మోడీ సర్కార్ దశాబ్ద కాలాలుగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని , చేతల ప్రభుత్వమని విశ్వాసం మహిళల్లోకి బలంగా వెళ్ళిందన్నారు. 2029 ఎన్నికలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో, భారీ ఎత్తున చట్టసభలలో అవకాశం కల్పించాలనే సంకల్పంతో బిజెపి ప్రభుత్వం ముందు కొనసాగుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మహిళలు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో శక్తివంతమైనప్పుడే అది




సాధ్యమవుతుందని మోడీ ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుంద న్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల నిర్ణయం నిజంగా విప్లవాత్మక అడుగు, ఇది చట్టం మాత్రమే కాదు కోట్లాది ఆడబిడ్డల ఆకాంక్షల కు ప్రతిరూపం లాంటిదన్నారు.ఎస్సీ ఎస్టీలకు కూడా ఈ చట్టంలో రిజర్వేషన్లు అమలయ్యేలా ఇది రూపకల్పన చేయబడిందని, ఈ చట్టంతో గ్రామీణ మహిళలకు కూడా ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యే అవకాశాన్ని అందిస్తుందన్నారు. ముఖ్యంగా కేంద్రంలో బిజెపి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరంమహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడి విధంగా 12 కోట్లకు పైగా స్వచ్ఛ టాయిలెట్లు, 9 కోట్లకు పైగా ఉజ్వల ఎల్పిజి ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆవాస్ యోజన ద్వారా మహిళల పేరు మీదుగా ఇల్లు రిజిస్ట్రేషన్లు, బేటి బచావో బేటి పడావో , ఖేలో ఇండియా లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని , 33 శాతం బిల్లు అమలుతో ప్రధాని మోదీ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్లోని మహిళలంతా పార్టీలకతీతంగా కలిసి వచ్చి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతు తెలియజేయాలని , ఆ దిశలో ఏప్రిల్ 15న కరీంనగర్లో నిర్వహిస్తున్న బైక్ ర్యాలీకి అందరూ తరలి రావాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దేశ శిల్ప, గొట్టిముక్కుల ఉమారాణి, పెద్దపల్లి శ్రీలేఖ, కర్రె పద్మ ఎన్నమ్ లక్ష్మి, దేవసాని సరస్వతి, పొన్నం లక్ష్మి, మామిడి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు నిర్దిష్ట గడువు లోపల పూర్తి చేయాలి

ఒంగోలు ఏప్రిల్ 13 ప్రజాసాక్షి

"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో అందిన అర్జీలను నిర్దిష్టమైన గడువులోపు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీ శ్రీధర్ రెడ్డి, శ్రీ ఎ మహేష్, డిపిఓ శ్రీ వెంకటేశ్వర రావులతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అలాగే సంబంధిత అర్జీలు రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్.ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ రోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో మొత్తం 236 వినతులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# 'స్వచ్ఛ రథం'తో పర్యావరణ మార్పు

**: చెత్త రహిత సమాజమే లక్ష్యం - ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి**

అర్ధవీడు ఏప్రిల్ 13నీలగిరి వార్త :

మార్కాపురం జిల్లా అర్ధవీడు మండలం అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయం వద్ద గ్రామంలో పరిసరాల పరిశుభ్రత మరియు వ్యర్థాల నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు అర్ధవీడు ఎంపీడీఓ కార్యాలయంలో 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రథం కేవలం చెత్తను సేకరించే వాహనం మాత్రమే కాదని, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు తెచ్చే ఒక వేదిక అని కొనియాడారు.ఈ పథకం యొక్క ప్రాథమిక ఉద్దేశం ప్రజలకు చెత్తపై అవగాహన కల్పించడం, ప్లాస్టిక్, ఇనుము, కాగితం వంటి వ్యర్థాలను పారవేయకుండా, వాటిని తిరిగి ఉపయోగించుకునేలా (రీసైక్లింగ్ ) ప్రోత్సహించడం. "చెత్తను ఇవ్వండి - సరుకులు తీసుకోండి" అనే నినాదంతో ప్రజలను భాగస్వాములను చేయడమని నిత్యావసర సరుకులను ప్రతిఫలంగా ఇవ్వడం ద్వారా ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడం అన్నారు.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం మరియు నిల్వ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా సేకరించడం ఈ రథం యొక్క ముఖ్య లక్ష్యమని ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వల్ల కలిగే అపరిశుభ్రతను నివారించి, దోమల పెరుగుదల మరియు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడటం.అర్ధవిడు మండలం మరియు గ్రామీణ ప్రాంతాలను పర్యాటక ప్రాంతాల వలె స్వచ్ఛంగా, అందంగా తీర్చిదిద్దడం తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే ఇలాంటి వినూత్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.



# రేపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ

**స్వయంగా తమ సమస్యలు విన్నవించుకున్న 59 మంది అర్జీదారులు**

రేపల్లె ఏప్రిల్ 13 నీలగిరి వార్త

బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సోమవారం రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రేపల్లె పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 28 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. వారి సమస్యలను క్షుణ్ణంగా విని, అర్జీలను పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 31 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువగా చేసేందుకు ప్రతివారం జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ నియోజకవర్గ ప్రజల చట్టపరమైన సమస్యలు పరిష్కరించేందుకు ఈ విధానాన్ని ఎంచుకున్నామని చెప్పారు. ఆ నియోజకవర్గంలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనితో పాటు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు ఇచ్చే అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు.కుటుంబ సమస్యలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు, ఇతర పలు సమస్యలపై రేపల్లె పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 28 మంది, జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 31 మంది అర్జీలు అందజేశారని తెలిపారు. వీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డిఎస్పీ ఏ. శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

